ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
5 Lines Rs.250 only
Classifieds & Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 22-12- 2024 | సంపుటి: 15 , సంచిక: 263, నిజామాబాద్ | పేజీలు : 12, | వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని

# వదిలిపెట్టం

### సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక



**సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి..**
**ప్రాణాలు పోతే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు**
**ప్రాణాలు పోయినా ఏమీ అనొద్దనడం న్యాయమా?**
**సినీ పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక**

హైదరాబాద్, డిసెంబరు 21 (ప్రజాకలం ప్రతినిధి): "ఒక్కపూట జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కట్టారు. ఆయనకు ప్రమాదం జరిగిందా? ఏమైనా జబ్బు పడ్డారా? హీరోను పరామర్శించేందుకు క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో ఒక్కరైనా బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు!? సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళ చనిపోతే 11వ రోజు వరకు హీరో, నిర్మాత ఎవరూ వారిని పరామర్శించలేదు. కనీసం ఆస్పత్రిలో ఉన్న ఆ పిల్లాడి దగ్గరకు పోలేదు. ఇది ఏ రకమైన మానవత్వం!?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలదీశారు. కనీసం వారిని పరామర్శించాలన్న మానవత్వం కూడా సినిమా పరిశ్రమకు లేదా!? అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలు పోయే సంఘటనలు జరుగుతాయంటే సినీ పరిశ్రమకు ప్రత్యేక రాయితీలు కల్పించబోమని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని తమ సర్కారు వదిలిపెట్టబోదని తేల్చి చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అసలు ఏం జరిగిందో ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ కోరారు. దాంతో, సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఈ ఘటనపై విపక్షాలు, సినీ ఇండస్ట్రీ వ్యవహరించిన తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఈనెల 4న పుష్ప–2 సినిమా విడుదలవుతుందని, ఆ రోజు చిత్ర యూనిట్ సభ్యులు, హీరో, హీరోయిన్ వస్తున్నారని, బందోబస్తు కావాలంటూ ఈనెల 2న సంధ్య థియేటర్ యాజమాన్యం చిక్కడపల్లి పోలీసు స్టేషన్లో దరఖాస్తు పెట్టుకుంది. దాంతో, ఆ థియేటర్ పరిసరాల్లో పది వరకు సినిమా హాళ్లు, రెస్టారెంట్లు ఉన్నాయని, ఎంట్రీ, ఎగ్జిట్ ఒక్కటేనని, సెలబ్రిటీలు వస్తే జనాన్ని అదుపు చేయడం కష్టమని, బందోబస్తు ఇవ్వడం కుదరదని మూడో తేదీనే చిక్కడపల్లి పోలీసులు రాతపూర్వకంగా జవాబిచ్చారు. దరఖాస్తును తిరస్కరిస్తున్నట్లు అందులో చెప్పారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్‌కు వెళ్లారు.

తరువాయి 2వ పేజీలో...



### శ్రీతేజ్ చికిత్సకయ్యే

# ఖర్చంతా భరిస్తా..

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ

**శ్రీతేజ్ తండ్రికి రూ.25లక్షల చెక్ అందజేత**
**బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా**
**ఇక పై సందేశాత్మక చిత్రాలకే బెనిఫిట్ షో అనుమతులపై ఆలోచిస్తామని మంత్రి వెల్లడి**
**బాలుడి ఆరోగ్యం స్థిరంగా ఉంది: వైద్యులు**

హైదరాబాద్, డిసెంబరు 21 (ప్రజాకలం ప్రతినిధి): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తోపులాటలో గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు. అతడిచెయ్యి పట్టుకొని, పిలిచి, భావోద్వేగానికి గురయ్యారు. బాలుడి తండ్రి భాస్కర్‌తో మాట్లాడి ధైర్యం చెప్పారు. భాస్కర్ ఆరోగ్య పరిస్థితి గురించి కూడా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...

### భూ భారతి చట్టం

# మాకు శ్రీ రామరక్ష



**వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ చట్టం మాకు రెఫరెండం**
**ధరణితో పోయిన భూములు భూభారతితో హక్కుదారుల సొంతం : మండలిలో మంత్రి పొంగులేటి**

హైదరాబాద్, డిసెంబరు 21 (ప్రజాకలం): ఎన్నో సమావేశాలు, చర్చలు, సంప్రదింపుల తర్వాతే భూ భారతి చట్టాన్ని రూపొందించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నాలుగేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పనితీరుకు భూ భారతి రెఫరెండంగా నిలుస్తుందన్నారు. మండలిలో భూ భారతి బిల్లుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి మాట్లాడారు. భూ భారతి చట్టం తమ ప్రభుత్వానికి శ్రీ రామరక్షగా నిలుస్తుందని చెప్పారు. "మనిషికి అన్నింటికంటే విలువైంది భూమి. ప్రపంచంలో అన్నింటికంటే విలువైంది, ప్రాణప్రదమైంది భూమి ఒక్కటే" అని ఆయన పేర్కొన్నారు. మనిషికి తన భూమి అంటే ప్రాణమని, అలాంటి ప్రాణాన్ని యమధర్మరాజులాంటి ధరణి తీసుకుపోతే వారి గతి ఏమిటి? యముడి నుంచి తెలివిగా తన భర్త ప్రాణాలు తెచ్చుకున్న సతీసావిత్రిలాగా ఇప్పుడు భూ భారతితో ధరణిలో పోయిన భూములు తిరిగి హక్కుదారులకు చేర్చే పరిస్థితి ఏర్పడిందని మంత్రి వివరించారు. గత నియంతృత్వ ప్రభుత్వం నలుగురికోసం ఒకరిద్దరు కలిసి చట్టాన్ని తయారు చేశారని ఆరోపించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 4కోట్ల మంది కోసం అందరి అభిప్రాయాలు, ఆలోచనలు, సూచనలు, సలహాలు, ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని చట్టం రూపొందించామని తెలిపారు. 'భూ భారతి రానున్నకాలంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శికానుంది. భూ భారతి ప్రజామోదం పొందిందన్న ఉక్రోషంతో బీఆర్ఎసకు నిద్రపట్టడం లేదు. భూ భారతి భూ యజమానుల జీవితాల్లో సరికొత్త కాంతుల్ని ప్రసరింపజేస్తుంది. ఇది అమల్లోకి వస్తే... బీఆర్ఎస్ పెద్దలు దోచుకున్న భూముల వివరాలు బయటపడతాయి' అని మంత్రి అన్నారు. 2020 నూతన రెవెన్యూ చట్టం, ధరణి పోర్టల్.. కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన నాటి సీఎం కేసీఆర్.. తెలంగాణ సమాజంలో సృష్టించిన విధ్వంసం ఏంటో అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికేలా భూ భారతి చట్టాన్ని తెచ్చామని మంత్రి వివరించారు. దేశంలోని 18 రాష్ట్రాల్లో ఉన్న ఆర్వోఆర్ చట్టాలను పూర్తిగా అధ్యయనం చేసి ఈ నూతన చట్టానికి ప్రాణం పోశామన్నారు. దేశంలోనే నంబర్‌వన్‌గా, రోల్‌మోడల్‌గా భూ భారతి చట్టం నిలుస్తుందని మంత్రి పొంగులేటి చెప్పారు.

### నాకు శ్రీతేజ్ వయసున్న కొడుకున్నాడు..

# నేనెందుకు బాధపడను?

## అవాస్తవాలతో నా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

**నేను అక్కడ ఎలాంటి రోడ్ షో, ఊరేగింపూ చేయలేదు**
**అభిమానులకు థాంక్యూ చెప్పేందుకే కారులోంచి చేతులూపా**
**థియేటర్ నుంచి బయటకెళ్లాలని పోలీసులు నాకు చెప్పలేదు**
**బాధిత కుటుంబానికి అండగా ఉంటా..**
**మీడియాతో అల్లు అర్జున్**

హైదరాబాద్, డిసెంబరు 21 (ప్రజాకలం ప్రతినిధి): సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు కారణం అల్లు అర్జునేనని.. ఘటన జరిగిన తర్వాత సినీ ప్రముఖులు ఎవరూ బాధితులను పరామర్శించలేదని.. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో అల్లు అర్జున్ శనివారం అత్యవసర మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించకుండా.. జరిగిన ఘటనపై వివరణ ఇచ్చారు. తనపై తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని.. తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఇందులో ఎవరి తప్పూ లేదు. ఇలా జరిగినందుకు బాధిత కుటుంబానికి



మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్తున్నాను. వారికి జరిగిన నష్టానికి నా ప్రగాఢ సంతాపం. శ్రీతేజ్ అతి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. వారికి జరిగిన నష్టం పట్ల నా మనసంతా బాధతో నిండిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సినిమా వాడిగా ప్రేక్షకులకు వినోదాన్ని అందించడమే ముఖ్య కర్తవ్యంగా భావిస్తానని ఆయన తెలిపారు. "మిమ్మల్ని నవ్విస్తూ ఉంచాలనుకుంటాను. మీ మనసుల్ని గెలిచి థియేటర్ నుంచి బయటకు పంపిద్దామనుకుంటాను. నాకు థియేటర్ ఒక గుడిలాంటిది. అలాంటి చోట ఈ ప్రమాదం జరగడం బాధాకరం. ఈ విషయంలో నాకంటే బాధపడేవాడుండడు. నేను గంటగంటకూ బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుంటున్నాను. మంచి విషయం ఏంటంటే తను కదులుతున్నాడు.. కొంచెం కొంచెం కోలుకుంటున్నాడని తెలిసింది. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఇది ఊరటనిచ్చే విషయం" అని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# క్షయ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం

**9 జిల్లాల్లో వంద రోజుల పాటు నిర్వహణ - 26 సంచార పరీక్ష ల్యాబ్‌ల ఏర్పాటు**
**మంత్రి దామోదర రాజనర్సింహ - కేంద్రమంత్రి నిర్వహించిన వీసీలో వెల్లడించిన మంత్రి**



హైదరాబాద్, డిసెంబరు 21 : దేశంలో 2025 చివరి నాటికి క్షయ (టీబీ)ని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో క్షయ నిర్మూలనకు కేంద్ర ఆరోగ్యశాఖ సూచించిన అన్ని రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'పై కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ నెల 7వ తేదీన 9 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ 9 జిల్లాల్లో క్షయ సోకే అవకాశం ఉన్న ప్రజలను గుర్తించి పరీక్షలు చేసేందుకు 26 సంచార పరీక్ష వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని వాహనాల్లోనూ డిజిటల్ ఎక్స్‌రేమిషన్లు, సీబీ నాట్ మిషన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. వంద రోజుల కార్యక్రమానికి సరిపడా టెస్టింగ్ రీ ఏజెంట్లు, మందులు అందుబాటులో ఉంచామని చెప్పారు. 9 జిల్లాల్లో కలిపి ఇప్పటి వరకూ 7,219 మందికి పరీక్షలు చేశామన్నారు. అందులో 181 మందికి క్షయ ఉందని(టీబీ పాజిటివ్) తేలినట్లు కేంద్ర మంత్రికి దామోదర వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షల ద్వారానే క్షయ నిర్మూలన సాధ్యమవుతుందని మంత్రి దామోదర అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో పరీక్షల సంఖ్యను భారీగా పెంచామన్నారు. 2023లో 5.74 లక్షల మందికి క్షయ పరీక్షలు చేయగా... 2024లో 7.82 లక్షల మందికి చేశామన్నారు. చికిత్స సఫలత రేటు దేశంలో సగటున 87 శాతం ఉంటే తెలంగాణలో 90 శాతం ఉందన్నారు. కాగా క్షయ రోగుల గుర్తింపు, చికిత్స కోసం 100 రోజుల 'ఇంటెన్సిఫైడ్' క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది తక్కువ పరీక్షలు జరిగిన జిల్లాలను, క్షయ ప్రమాదం ఎక్కువగా ఉన్న జిల్లాలను ఈ కార్యక్రమం కోసం కేంద్రం ఎంపిక చేసింది. దేశవ్యాప్తంగా 347 జిల్లాల్లో (తెలంగాణలో 9 జిల్లాలు) ఈ నెల 7న కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2025 మార్చి 17 వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా క్షయ వచ్చే అవకాశం ఉన్న ప్రజలను గుర్తించి, పరీక్షలు చేయాల్సి ఉంటుంది. దీనికోసమే రాష్ట్ర ప్రభుత్వం 26 సంచార పరీక్ష(మొబైల్ స్క్రీనింగ్) వాహనాలను ఏర్పాటు చేసింది.

## కలం కౌంటర్



# 25 నుంచి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలు నిర్వహించండి

**30లోపు పోలింగ్ బూత్, మండల స్థాయి కమిటీలను నియమించండి**
**పార్టీ నాయకుల సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 21: దివంగత ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.



తరువాయి 2వ పేజీలో...

# ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని వదిలిపెట్టం

మొదటి పేజీ తరువాయి...

కేవలం సినిమా చూసి వెళ్లిపోతే అభ్యంతరం ఉండేది కాదు. కానీ, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచే కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు. దీంతో, పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి అభిమానులు ఒక్కసారిగా థియేటర్ వైపు వచ్చారు. హీరో కారు థియేటర్ లోపలికి పంపేందుకు గేట్లు తెరిచారు. దాంతో ఆయన్ను చూసేందుకు అభిమానులంతా ఒక్కసారిగా లోపలికి తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు హీరో ప్రైవేటు సెక్యూరిటీ, బాడీ గార్డ్స్ గట్టిగా వెనక్కు నెట్టారు. అది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోయారు. ఆమె కుమారుడికి ఆక్సిజన్ అందక బ్రెయిన్ డ్యామేజ్ అయింది. కోమాలోకి వెళ్లాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది. హీరో థియేటర్ లోపల ఉండడంతో అక్కడ కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చెప్పి, హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారు. అయినా, వారు వినలేదు. సరికదా బాడీ గార్డ్లు పోలీసులను నిలువరించారు. పరిస్థితి చేజారే ప్రమాదం ఉందని గుర్తించి ఏసీపీ రంగంలోకి దిగారు. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని, ఇప్పటికే ఒకరు చనిపోయారని, మరొకరు ఆస్పత్రి పాలయ్యారని హీరోకు ఏసీపీ వివరించారు. తక్షణమే థియేటర్ నుంచి వెళ్లిపోవాలని సూచించారు. అయినా.. సినిమా మొత్తం అయిపోయిన తర్వాతే వెళ్తానని అంటూ బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి ఇక్కడి నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు. థియేటర్ నుంచి వెళ్లేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు'' అని వివరించారు. ఈ నేపథ్యంలోనే హీరోపై, యాజమాన్యంపై పోలీసులు కేసు పెట్టారని, తర్వాత హీరో ఇంటికి వెళ్లినప్పుడు కూడా దురుసుగా ప్రవర్తించాడని, బాధ్యతారహితంగా సమాధానాలు ఇచ్చాడని, అందుకే పోలీసులు వారి విధి నిర్వహించారని వివరించారు.

**కేటీఆర్‌ది పైశాచికత్వం**

ఒకరి మృతికి కారణమైన వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళితే.. కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయని మాజీ మంత్రి కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "రేవతి భర్త చిరుద్యోగి. నెలకు రూ.30 వేలే జీతం. అయినా.. తన కొడుకు ఆ హీరో అభిమాని అని తనయుడి కోసం ఒక్కో టికెట్ రూ.3 వేల చొప్పున రూ.12 వేలు పెట్టి కొన్నారు. హీరోపై అభిమానంతో అంత డబ్బు వెచ్చించారు. థియేటర్‌లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాడిని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. సోషల్ మీడియాలోనూ, యూట్యూబ్ చానెల్స్‌లోనూ ఎంతో నీచమైన భాష వాడారు" అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలు చేశామని చెప్పుకొనే వాళ్లు, పదేళ్లు మంత్రిగా పనిజేసిన వ్యక్తులు సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టారని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో సినిమా షూటింగులు ఆపి.. వీళ్లంతా దాడులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు ఆ హీరో వాళ్లకు భగవత్‌స్వరూపుడు అయ్యాడని ఎద్దేవా చేశారు. హీరోను ఒక్కరోజు అరెస్టు చేయగానే హైకోర్టులో స్పెషల్ పిటిషన్, లంచ్ మోషన్ వేశారని, బెయిల్‌పై వచ్చేలా చేశారని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి తమ ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చిందని, ప్రాణాలు బలి తీసుకున్నా వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయమని సీఎం ప్రశ్నించారు. ఫిల్మ్ స్టార్స్, సూపర్ స్టార్స్, పొలిటికల్ స్టార్స్ హత్యలు చేసినా వాళ్లను విచారించవద్దని మీరు చట్టం చేస్తే తాము అమలు చేస్తామని ఎద్దేవా చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిపై బరాబర్ కేసులు పెట్టి విచారించాల్సిందేనని స్పష్టం చేశారు. తన తమ్ముడికే కేసుల నుంచి మినహాయింపు ఉండబోదన్నారు. "సినీ ప్రముఖులకు ఒక విషయం స్పష్టంగా చెబుతున్నా. అమానవీయ ఘటనలను ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. సినిమాలు తీసుకోండి. వ్యాపారం చేసుకోండి. డబ్బులు సంపాదించుకోండి. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి. షూటింగులకు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి. ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం మా ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. నేను కుర్చీలో ఉన్నంత వరకూ ఇలాంటి ఘటనలను ఉపేక్షించను. ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవు. తెలంగాణ ప్రజల ప్రాణాలు కాపాడడమే నా బాధ్యత. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినీ ఈ ప్రభుత్వం వదిలి పెట్టదు" అని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. ఆ పిల్లాడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు.

**రూ.25 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన సర్కారు**

సంధ్య థియేటర్ ఘటనలో చనిపోయిన రేవతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షలు అందించనున్నట్లు సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇక నుంచి సినిమా విడుదలకు ముందు రోజు ఎటువంటి బెనిఫిట్ షోలు ఉండబోవని తేల్చి చెప్పారు. టికెట్ల రేట్లు పెంచేందుకు కూడా అనుమతి ఇవ్వబోమన్నారు. బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని కూడా అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదన్నారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

## 25 నుంచి వాజ్‌పేయి శతజయంతి
# కార్యక్రమాలు నిర్వహించండి

మొదటి పేజీ తరువాయి...

జాతీయ నాయకత్వం పిలుపు మేరకు వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఏడాది పాటు కొనసాగించాలని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశమైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, వాజ్‌పేయి జయంతి సందర్భంగా 25న పోలింగ్ బూత్‌స్థాయిలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించాలని, మండల స్థాయిలో రక్తదాన శిబిరాలు, జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి జీవిత చరిత్రకు సంబంధించి ఫోటో చిత్ర ప్రదర్శన నిర్వహించాలని చెప్పారు. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు వంద పార్టీ జెండాలతో ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్రపార్టీ కార్యాలయంలో ప్రముఖులతో సమావేశం, రక్తదాన శిబిరం ఉంటుందని వివరించారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ నెల 30 లోపు పోలింగ్ బూత్, మండల స్థాయి కమిటీల నియామకాలను పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.

**అవి గురుకులాలు కావు.. మరణకూపాలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ, డిసెంబరు 21: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలు, హాస్టళ్లు విద్యాకేంద్రాలు కావని, అవి మరణకూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో 62, కాంగ్రెస్ ఏడాది పాలనలో 26 మంది విద్యార్థులు చనిపోయారని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. గురుకులాలలో పెరుగుతున్న మరణాలు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ కేసులు, మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గురుకులాలలోని పరిస్థితులు కాంగ్రెస్ హయాంలో మరింత దిగజారాయని, ఈ నిర్లక్ష్యానికి గత, ప్రస్తుత పాలకులు బాధ్యత వహించాలన్నారు.

# శ్రీతేజ్ చికిత్సకయ్యే ఖర్చంతా భరిస్తా..

మొదటి పేజీ తరువాయి...

"తండ్రిగా ఇద్దరు పిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ఆరోగ్యం జాగ్రత్త భాస్కర్, అధైర్యపడొద్దు.. ఏ అవసరం వచ్చినా నేనున్నాను'' అంటూ ఆయనకు భరోసా ఇచ్చారు. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ.25 లక్షల చెక్కును ఆయనకు అందించారు. అలాగే.. శ్రీతేజ్ కోలుకునేందుకు ఎంత సమయం పడుతుందని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అవసరం అనుకుంటే అమెరికా నుంచైనా వైద్యులను రప్పించాలని.. మందులు తెప్పించాలని సూచించారు. శ్రీతేజ్ చికిత్సకయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని, ఒక్క రూపాయి కూడా బాలుడి తండ్రి భాస్కర్‌ను అడగొద్దని కిమ్స్ యాజమాన్యానికి స్పష్టం చేశారు. తన కాలేయాన్ని భర్తకు ఇచ్చి ప్రాణదానం చేసి రేవతి.. థియేటర్‌లో తొక్కిసలాటలో తనువు చాలించడం బాధకరమని మంత్రి ఆవేదన వెలిబుచ్చారు. ఏడాది క్రితమే ఆమె తన భర్తకు కాలేయదానం చేశారని.. ఆ చికిత్సకు అయిన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇప్పించే ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**కోలుకునేందుకు సమయం..**

శ్రీతేజ్ ఆహారం తీసుకునే పరిస్థితి లేదని వైద్యులు తెలిపారని.. అతడి ఆరోగ్యం కుదుటపడేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారని, కోలుకోవడానికి ఇంకా సంవత్సరమైనా... రెండు సంవత్సరాలైనా పట్టవచ్చన్నారని మంత్రి చెప్పారు. ఆరోగ్యం మెరుగుపడినా మాటలు వస్తాయో... లేదో తెలియదని వైద్యులు చెప్తున్నారని.. ప్రస్తుతం శ్రీతేజ్ గొంతులో పైప్ వేసి ఆహారం అందిస్తున్నారని, చాలా బలహీనంగా ఉన్నాడని, కదలికలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రేవతి భర్త భాస్కర్‌కు ధైర్యం ఇవ్వడానికి ఆస్పత్రికి వచ్చానని ఆయన చెప్పారు. తాను అధికారంలో ఉన్నా, లేకున్నా భాస్కర్ పిల్లల ఖర్చును ప్రతీక్ ఫౌండేషన్ తరఫున చూసుకునే ప్రయత్నం చేస్తానన్నారు. కాగా.. శ్రీతేజ్‌కు ఆక్సిజన్ సాయం లేకుండా చికిత్స అందిస్తున్నామని, అతడు శ్వాస తీసుకోగలుగుతున్నాడని, శుక్రవారం కంటే శనివారం అతడి ఆరోగ్యం మరింత మెరుగుపడిందని వైద్యులు తెలిపారు.

**ఆ సినిమాలకే..**

ఇకపై ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవని.. దేశ భక్తి, తెలంగాణ చరిత్రకి సంబంధించిన సినిమాలు, సందేశాత్మక సినిమాలకు మాత్రమే బెనిఫిట్ షో గురించి ఆలోచిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డి స్పష్టం చేశారు. సినిమా హీరోలు బాధ్యతతో మెలగాలని, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోతే సినిమా వాళ్లు సినిమా ప్రమోషన్ చేయడానికి బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగవద్దన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. "సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం. పరిశ్రమగా గౌరవిస్తాం. అంతేతప్ప దురుసు చర్యలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించం" అని తేల్చిచెప్పారు.

## నాకు శ్రీతేజ్ వయసున్న కొడుకున్నాడు..
# నేనెందుకు బాధపడను?

మొదటి పేజీ తరువాయి...

అయితే, ఈ విషయంలో తనపై కొన్ని తప్పుడు ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం అవుతున్నందునే పత్రికా సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బహుశా కమ్యూనికేషన్ లోపం వల్లే తనపై ఈ తప్పుడు ప్రచారం జరుగుతుండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "నన్ను ఈ ప్రమాదం విషయంలో పూర్తిగా అపార్థం చేసుకున్నారు. నేను ఎవర్నీ నిందించడం లేదు. ఏ డిపార్టుమెంటునీ, ప్రత్యేకించి ఏ రాజకీయ నాయకుడిని, ప్రభుత్వాన్ని అనడం లేదు. నిజానికి మాకు సినిమా విషయంలో ప్రభుత్వం ఎంతో సాయం చేసింది. ప్రత్యేక టికెట్ రేట్ మంజూరు చేసింది. ముఖ్యంగా ప్రభుత్వం విషయంలో చాలా సంతృప్తితో ఉన్నాను. ఇది ఎవ్వరినీ ఉద్దేశించి కాదు. నాపై జరుగుతున్న ప్రచారం.. క్యారెక్టర్ ఎసాసినేషన్ (వ్యక్తిత్వ హననం) గురించిమాత్రమే నేను స్పష్టతనివ్వాలనుకుంటున్నాను" అని స్పష్టం చేశారు. "నన్ను మీరంతా 20 ఏళ్లుగా చూస్తున్నారు. నేను ఎప్పుడైనా ఇలా నిర్లక్ష్యంగా ఉన్నానా? ప్రీమియర్ రోజు ఈ ఘటన జరిగాక సినిమా ప్రమోషన్స్ కోసం హాజరు కాలేకపోయా. ప్రమోషనల్ ఈవెంట్స్ అన్నింటినీ రద్దుచేసుకున్నా. దాదాపు 15 రోజుల నుంచి ఎక్కడికీ పోలేదు. ఇంట్లోనే విచారంగా ఉండిపోయాను. నేను మూడేళ్లు కష్టపడి చేసిన ఈ సినిమాను ఇప్పటివరకూ థియేటర్‌లో చూడలేదు" అని ఆవేదన వెలిబుచ్చారు.

**ఎప్పుడూ ఇలా జరగలేదు..**

ఈ ప్రమాదం విషయంలో తన తప్పేమీ ప్రత్యక్షంగా లేదని సర్దిచెప్పుకొంటున్నానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. "ఇటువంటి సమయంలో నేను ఇలా అన్నాను.. అలా అన్నాను.. కాళ్లూచేతులూ విరిగిపోయినా ఫర్లేదన్నానంటూ నా వ్యక్తిత్వాన్ని జాతీయ మీడియా ముందు తప్పుగా ప్రచారం చేస్తున్నారు. దాదాపు 20 ఏళ్లకుపైగా నా సినిమాలతో పాటు ప్రతి సినిమాకూ నేను ఈ థియేటర్‌కే వెళ్లేవాణ్ని. ఎప్పుడూ ఏ ప్రమాదం జరగలేదు. ఈ సినిమా నా మూడేళ్ల కష్టం. అందుకే థియేటర్లో అభిమానులతో చూడాలనుకున్నాను. నేను నిర్లక్ష్యంతో థియేటర్‌కు వెళ్ళానని.. పర్మిషన్ లేకుండా వెళ్లాలనేది తప్పుడు సమాచారం. థియేటర్ వారు పర్మిషన్ తీసుకుని ఉంటారనే అక్కడికి వెళ్లాం. అక్కడికి వెళ్లాక పోలీసులు దారి క్లియర్ చేస్తున్నారు. దాంతో పర్మిషన్ ఉందనే ముందుకు వెళ్తున్నాం. ఒకవేళ పర్మిషన్ లేకుంటే పోలీసులు ముందస్తుగా చెప్పేవారు అనే ఆలోచనతో మేం ఉన్నాం. నాపై ఆరోపణలు వచ్చినట్లు నేను అక్కడ ఎటువంటి రోడ్ షో.. ఊరేగింపు చేయలేదు. చేతులు కూడా ఎందుకు ఊపానంటే.. కొద్ది దూరం వెళ్లాక అక్కడ ట్రాఫిక్ బ్లాక్ అయిపోయింది. కారులో ఉన్న నేను బయటకి రాకుంటే అభిమానులు బాధ పడతారని బయటకి వచ్చి చేతులు ఊపా. ఒక్కసారి అయినా వారికి కనిపించి '?థాంక్యూ' చెప్పడానికి అలా చేయాల్సి వచ్చింది. లేదంటే.. కారులోంచి బయటకు రాకుండా దాక్కున్నానని వారు నన్ను తప్పుగా అర్థం చేసుకుంటారు.

చేతులు ఊపితే అయినా ముందుకు వెళ్లడానికి దారి ఇస్తారని అలా చేశాను. నేనే కాదు, ప్రతీ ఒక్క లీడర్, సెలబ్రిటీ చేసే పనే అది" అని వివరణ ఇచ్చారు. థియేటర్లోకి వెళ్లాక కూడా పోలీసులు తనను సంప్రదించలేదని.. ఏం చెప్పలేదని.. సినిమా చూస్తుండగా థియేటర్ సిబ్బంది వచ్చి 'బయట ప్రజలను అదుపుచేయలేని స్థితి, దయచేసి వెళ్లిపోండి' అని చెప్పారని.. దీంతో తాను బయటకు వచ్చేశానని స్పష్టం చేశారు. "ఆ తర్వాతి రోజే నాకు ఓ మహిళ చనిపోయారని.. బాలుడికి పరిస్థితి విషమంగా ఉందని తెలిసి షాక్ అయ్యా" అని చెప్పారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే బన్నీవాసుకు ఫోన్ చేసి.. హాస్పిటల్‌కు వెళ్లాలని సూచించినట్టు తెలిపారు. తాను థియేటర్‌కు వస్తానంటే వాసు వద్దన్నారని.. అయినా వినకుండా ఆస్పత్రికి వెళ్దామనుకుంటే తన లీగల్ టీమ్ వారించిందని వెల్లడించారు. ఆ పరిస్థితిలో ఏమి చేయాలో తోచకే.. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని వీడియో చేసినట్టు చెప్పారు. "నాకు విషయం తెలిసినా నేను థియేటర్లోనే ఉన్నానని అంటున్నారు. అలా నిజంగా, తెలిసి ఉంటే, ఆ క్షణమే థియేటర్ నుంచి నా భార్య, పిల్లలతో బయటకు వచ్చేసేవాణ్ని. అభిమానుల విషయంలో నేను ఎప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటానని అందరికీ తెలిసిందే. ఎన్నోసార్లు నేరుగా అభిమానులను స్వయంగా వెళ్లి కలిశాను. కష్టాల్లో ఉన్న చిరంజీవి, పవన్‌కల్యాణ్ అభిమానుల్ని కలిసేవాణ్ని. అలాంటిది నా అభిమాని కుటుంబానికి ఇలా జరిగితే ఎందుకు పట్టించుకోను. అదీ నా సినిమా విషయంలో ఓ కుటుంబానికి ఇంత జరిగితే నేను వెళ్లి ఎందుకు కలవను?" అని ప్రశ్నించారు.

**పరిస్థితులు చేతులు కట్టేశాయి..**

బాలుడి విషయంలో తాను స్పందించలేదని అంటున్నారని.. కానీ, పరిస్థితులు, లీగల్ విషయాలే తన చేతులను కట్టి పడేశాయని వాపోయారు. తాను వెళ్లకున్నా.. తన తండ్రి అరవింద్‌ను, దర్శకుడు సుకుమార్‌ను, లీగల్ టీమ్‌ను పంపి అక్కడి విషయాలు తెలుసుకోవాలని ప్రయత్నించానని చెప్పారు. మానసికంగా తాను చాలా దృఢంగా ఉంటానని.. కానీ ఇప్పుడు తనపై జరుగుతున్న ప్రచారం ఎంతో బాధ కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "నేను అసలు సినిమాలు చేసేదే తెలుగువారు గర్వించేలా మంచి పేరు, గుర్తింపు తెద్దామని. అలాంటిది మనల్ని మనం కిందికి లాక్కోవాలనుకోకూడదు. నేను శ్రీతేజ్ విషయంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్నానని అంటున్నారు. నిరంతరం శ్రీతేజ్ ఆరోగ్యం గురించి.. తన బాగోగుల గురించి నేను దర్శకుడు సుకుమార్‌తో చర్చిస్తూనే ఉన్నా. ఆ బాలుడి విషయంలో చేయాల్సింది చేసి చేతులు దులిపేసుకోకుండా.. నేను, సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు వై.రవి శంకర్, నవీన్ యెర్నేని అంతా కలసి బాలుడి కోసం ఓ ఫిక్స్‌డ్ డిపాజిట్ ఏర్పాటు చేద్దామని.. ఫిజియోథెరపిస్టును పెట్టిద్దామని అనుకున్నాం. అయినా నేను కేర్ తీసుకోవడం లేదు అంటుంటే బాధగా ఉండదా? నాకు శ్రీతేజ్ వయసున్న అబ్బాయి ఉన్నాడు.

నేను ఎందుకు ఆ అబ్బాయి విషయంలో ఫీల్ అవ్వను?" అని అల్లు అర్జున్ ప్రశ్నించారు. శ్రీతేజ్ విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటానని.. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, ఆయన తండ్రి అల్లుఅరవింద్ మాట్లాడారు. "సినిమా ఇంతటి విజయం సాధించినా.. ఈ దురదృష్టకర సంఘటన వల్ల మా అబ్బాయి ఇంట్లోనే కూర్చుండిపోయాడు. తన అభిమానుల కుటుంబానికి ఇలా జరిగినందుకు అర్జున్ తట్టుకోలేకపోతున్నాడు. 22ఏళ్లు కష్టపడి తను ఈ పేరు సంపాదించుకున్నాడు.


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంచార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంచార్జ్ కావలెను



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, డిసెంబర్ 22, 2024




## నిఖిల్ భరత్ కాన్వెంట్ లో మ్యాథమెటిక్స్ డే



మెట్ పల్లి:ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా కలం) పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ లో మేధావిగా శ్రీనివాస రామానుజన్ పేరుగాంచారని వారి ప్రతిభను ప్రతి విద్యార్థి ప్రతిభా ప్రావీణ్యతలు సంపాదించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కరస్పాండెంట్ బివి మహర్షి కౌన్సిలర్ అంగడి పురుషోత్తం బిఆర్ఎస్ నాయకులు ధ్యావన పెల్లి రాజారాం జియా తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

### - కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబరు 21 (ప్రజా కలం):సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల డివిజన్ ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 టేబుల్ క్యాలెండర్లను, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రచించిన వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ 2025 డైరీలను ఆర్డీవో జీవాకర్ రెడ్డి,కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్ లకు కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ.రాజమని, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




ఎండపల్లి డిసెంబర్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం శనివారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నలుగురికి చెక్కులు రావడం జరిగింది ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్యావ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు రేణికుంట నరేష్ గుండ చంద్రయ్య గొల్లపెల్లి మల్లేశం నూకల అమ్మాయి వీరందరికీ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుల్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం భూసారపు భూమయ్య పొన్నం లక్ష్మణ్ గొల్ల పెల్లి మల్లేశం గొల్లపెల్లి శంకరయ్య బిసగోని తిరుపతి బిసగోని అంజి బిసగోని రాజేష్ గోనె సురేష్ గోనె సంతు గుండ శ్రీనివాస్ లక్ష్మణ్ లచ్చయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ ఏర్పాట్లును పరిశీలించిన కమిషనర్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా కలం)ఈనెల 25న బుధవారం క్రిస్మస్ వేడుకల సందర్భంగా జరిగే ప్రార్థనల కోసం ఆయా చర్చిలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు. మెట్ పల్లిలోని చర్చిలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ వచ్చే క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని ముందస్తుగా అన్ని చర్చిలలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మెట్ పల్లి లోని అన్ని చర్చిలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, నరసయ్య, అశోక్, నరేశ్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ముందుస్తు క్రిస్మస్ వేడుకలు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా కలం)రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శనివారం కోరుట్ల నియోజకవర్గం అన్ని మండలాల నుండి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు మెట్పల్లి విధిత్ గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, ముఖ్య ప్రసంగితులు ఇంటర్నేషనల్ స్పీకర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ముందుగా జువ్వాడి నర్సింగారావు పాస్టర్లు కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరిని ఘనంగా సత్కారం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉంటామని, ఇదే విధంగా హిందూ పండుగలకు క్రిస్టియన్లు, ముస్లింలు శుభాకాంక్షలు తెలపడం ముస్లిం పండగలకు హిందువులు క్రిస్టియన్స్ శుభాకాంక్షలు తెలపడం అదేవిధంగా క్రిస్మస్ కు హిందువులు, ముస్లింలు వారికి శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని అన్నారు.కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు ఘనంగా నిర్వహిస్తుందని, అలాగే మతాలు వేరైనా మనుషులంతా ఒకటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ వెల్ఫర్ అసోసియేషన్ అధ్యక్షులు సామెల్ నాయక్, జనరల్ సెక్రెటరీ బుద్ధురి సతీశ్, ఏలియా నాగేశ్వరరావు, గిద్వాన్, ఏలియా మే%శీ%గు, బెతు గౌతం జెట్టిలింగం ఆకుల లింగారెడ్డి పలువురు పాస్టర్లు భక్తులు పాల్గొన్నారు.



# ధ్యానం, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 21 (ప్రజాకలం ప్రతినిధి) : సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక ధ్యానం, యోగా అని వీటితో మానసిక, శారీరక ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు. అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవను వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం,యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోక పోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లగా కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం, యోగ అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు రఘు చందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్, రామ్ నర్సింహారెడ్డి, అరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ద్యానం ద్వారా సంపుర్ణ ఆరోగ్యం

### వేములకుర్తి లో ద్యాన దినోత్సవ వేడుకలలో న్యువిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మల తిరుపతి..



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21( ప్రజా కలం ప్రతినిధి)ద్యానం ద్వారా సంపుర్ణ అరోగ్యం లభిస్తుందని, ప్రతి వ్యక్తి ప్రతి రోజు ధ్యానం చేసి సంపుర్ణ అరోగ్యం తో ఉండలని న్యువిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మల తిరుపతి అన్నారు. శనివారం ప్రపంచ ద్యాన దినోత్సవం సందర్భంగా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో న్యువిజన్ స్కూల్, లక్ష్మినర్సింహ,సర్వత్మ ముడు పిరమిడ్ లలో ద్యానం దినోత్సవం జరిగింది. అనతరం విధ్యర్దులకు,ద్యానులకు మిఠాయిల పంపిణీ చేశారు.ఈసందర్భంగా తిరుపతి మాట్లాడుతు శాకాహారం ద్వారా పూర్తిస్థాయి ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి జీవిని ప్రేమించి భూమిపైన బతకనివ్వాలని సూచించారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు ధ్యాన మహా గురువు పూజలు కీర్తిశేషులు శుభాష్ పత్రీజీ ఆదేశించిన వీధి విధానాలను అనుసరిస్తూ మానవాళి ముందుకు నడవాలని తిరుపతి సూచించారు. ఈ కార్యక్రమంలో ద్యానులు కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కుమ్మరి పెళ్ళి నర్సయ్య, కిషన్,బర్కం సత్యనారాయణ,కట్ట రాజగౌడ్,నలివేల రాజం,కట్కం నారయణ, గాంధారి శ్రీకాంత్ ,ఉపాధ్యాయులు ద్యానులు తదితరులు పాల్గొన్నారు.



# మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

### గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్

పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు.శనివారం శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,కరెస్పాండెంట్ రజనీ దేవి లు ప్రారంభించారు.ఈ ప్రదర్శనలో పాఠశాలకు చెందినవిద్యార్థినీ,విద్యార్థులు 200 కు పైగా గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులు చేసిన పలు నమూనాలను ఆసక్తిగా పరిశీలించి, నమూనాల పని విధానాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కొన్ని ఆసక్తికర పజిల్స్,ఆటలు ఆడి పిల్లలను అనందపరిచారు.ఈ ఎగ్జిబిషన్ లో ట్రిగొనమెట్రీ పార్క్,జామెట్రీ పార్క్,కాసినో గేమ్,పైథాగరస్ సిద్ధాంతం నమూనా,పలు జ్యామితీయ,ఘాతాంకాల నమూనాలు అందరినీ ఆకర్షించాయి.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ మన భారతీయుడు కావడం మన అందరికీ గర్వకారణమని,ఆయన ప్రతిపాదించిన పలు సిద్ధాంతాలు నేటికీ కూడా గణిత శాస్త్రవేత్తలు నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారని,ఆయన గణిత శాస్త్రమునకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రాయల్ ఫెలోషిప్ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు.అనంతరం చాలా చక్కనైన గణిత నమూనాలను రూపొందించి,వాటిని వివరించిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందిస్తూ,ఈ గణిత ఎగ్జిబిషన్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు రజియుద్దీన్,రాజ్ కుమార్,నవ్య,సుష్మలత లను అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ నెంబర్ అయిన 1729 ఆకృతిలో కూర్చొని నెంబర్ ని ఫామ్ చేయడం అందరినీ ఆకర్షించిం ది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు గణిత జాతీయ దినోత్సవ వేడుకలు

రుద్రంగి, డిసెంబర్ 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఆద్వర్యంలో శనివారం ముందస్తు గణిత జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భముగా స్కూల్ విద్యార్థులు కొన్ని చిహ్నాల ఆకృతుల లాగా విద్యార్థులు కూర్చోని ప్రదర్శించారు. స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి గణితం పై



పట్టు సాదిస్తే వారికి ఉన్నత విద్య అత్యంత సులభతరమౌతుందని అన్నారు. కరస్పాడెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషికి గణితం నిత్యం ఏదో ఒక రకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భముగా గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు గణితం కు సంబందించిన క్విజ్ పోటీలు నిర్వహించి.. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

### - మెజిస్ట్రేట్ డి నాగేశ్వరరావు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 21 (ప్రజా కలం):పెద్దాపూర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి నాగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ డి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను జగిత్యాల జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా జడ్జి తో పాటు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీకి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు విద్యార్థులకు టాయిలెట్స్, హాస్టల్ వసతిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు రాంబాబు, సెక్రెటరీ వేణు, ఏజీపీ ఆఫీస్ న్యాయవాదులు వెంకట నరసయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, రాంభూపాల్, ప్రవీణ్, మహేశ్, శేషు, సత్యం గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల లో ఘనంగా గణిత దినోత్సవం



ఎండపల్లి, డిసెంబర్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ఉన్న కోట ప్రాథమిక పాఠశాల లో శనివారం



రోజున ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త సర్ శ్రీనివాస రామానుజన్ జన్మ దినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా భారత దేశంలో గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల గుల్లకోట లో ఘనంగా ముందస్తు గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. వంద మంది విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలు చార్టులు తయారుచేసి చాలా ఉత్సాహంగా ఈ ఉత్సవంలో పాల్గొనడం జరిగింది. ఆధునిక ప్రపంచంలో గణిత శాస్త్రానికి ఉన్న ప్రాముఖ్యతను మానవ మనుగడలో నూతన ఆవిష్కరణలలో గణితశాస్త్ర ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని ప్రపంచ గణిత శాస్త్ర విజ్ఞానం లో ఆర్యభట్ట మొదలు రామానుజన్ మొదలగు అనేకమంది గణిత శాస్త్రంలో భారతీయుల యొక్క ఘనతను చాటి చెప్పడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారుపాఠశాల ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి వి. ప్రశాంత్ ఎన్ నరేష్ కుమార్ కే కృష్ణారెడ్డి అద్భుతమైన ఆకట్టుకునే గణిత నమోనాలు విద్యార్థుల తో తయారు చేయించి నట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు.

# విద్యారంగానికి పొంచి ఉన్న ప్రమాదం

అతిపెద్ద జనాభా కలిగిన భారత దేశంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. ఫలితంగా దేశ భవిష్యత్తు ప్రమాదంలో కనిపిస్తోంది. ఇండియాలోని విద్యారంగం సువిశాలంగా ఉన్నా.. దేశంలో విద్యార్థులు చదువులో ఫెయిలవుతున్నారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి కోసం తగిన వనరులు కేటాయించడం లేదు. ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేందకు చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకునే వారు లక్షమంది విద్యార్థులు ఫెయిలయ్యారు. దీంతోపాటు దేశంలో పది లక్షల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రిపోర్ట్ లోని ఈ గణాంకాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని.. విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉపాధ్యాయులపై ప్రపంచ నివేదిక 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 44 మిలియన్ల ప్రాథమిక మరియు మాధ్యమిక ఉపాధ్యాయుల అత్యవసర అవసరాన్ని వెల్లడిస్తోంది. ఇందులో సెకండరీ స్థాయిలో పది మందిలో ఏడుగురు ఉపాధ్యాయుల కోసం డిమాండ్ ఉంది మరియు ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులలో సగం మందిని భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. 2030 నాటికి 15 మిలియన్ల మంది కొత్త ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని అంచనా వేయబడిన సబ్-సహారా ఆఫ్రికా ముఖ్యంగా ప్రభావితమైంది. ఈ డిమాండ్ స్థాయి, దాని భౌగోళిక చిక్కులు మరియు విద్యా మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తులపై తదుపరి ప్రభావాలను అర్థం చేసుకోవడం గురుత్వాకర్షణను అర్థం చేసుకోవడానికి ప్రాథమికమైనది. పరిస్థితి.ఉపాధ్యాయుల కొరత ప్రపంచ సమస్య, అభివృద్ధి చెందుతున్న దేశాలలో మాత్రమే కాకుండా యూరప్ మరియు ఉత్తర అమెరికా వంటి అధిక-ఆదాయ ప్రాంతాలలో కూడా ప్రబలంగా ఉంది. మంచి వనరులతో కూడిన విద్యా వ్యవస్థలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంతాలు అర్హత కలిగిన అధ్యాపకులను నియమించుకోవడానికి మరియు నిలుపుకోవడానికి కష్టపడుతున్నాయి, విద్యా నాణ్యత మరియు ఈక్విటీకి గణనీయమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా, ప్రైమరీ టీచర్లలో అట్రిషన్ రేట్లు ప్రపంచవ్యాప్తంగా 2015లో 4.62 శాతం నుండి 2022లో 9.06కి దాదాపు రెట్టింపు అయ్యాయి, ఉపాధ్యాయులు వారి ప్రారంభ ఐదేళ్లలో తరచుగా వృత్తిని విడిచిపెట్టారు. ఈ కొరత యొక్క విస్తృత స్వభావాన్ని మరియు దాని సామాజిక-ఆర్థిక ప్రభావాలను అర్థం చేసుకోవడం సమర్థవంతమైన, అన్నింటినీ కలుపుకొని పరిష్కారాలను రూపొందించడంలో కీలకమైనది.ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించేందుకు సమగ్ర దృక్పథం అవసరం. రిక్రూట్‌మెంట్‌కు మించి, ఉపాధ్యాయుల ప్రేరణ, శ్రేయస్సు, నిలుపుదల, శిక్షణ, పని పరిస్థితులు మరియు సామాజిక స్థితి వంటి అంశాలకు శ్రద్ధ అవసరం. వృత్తిపరమైన అభివృద్ధి, స్వయంప్రతిపత్తి మరియు ఉద్దేశ్యానికి సమానమైన ప్రాప్యతతో ఆకర్షణీయమైన కెరీర్ మార్గాలను సృష్టించడం ఉపాధ్యాయుల ప్రేరణను కొనసాగించడంలో కీలకమైనది. ఈ సమస్య యొక్క బహుముఖ స్వభావాన్ని గుర్తించడం మరియు సమగ్రమైన వ్యూహాలను ప్రతిపాదించడం శాశ్వత పరిష్కారాలను కనుగొనడంలో కీలకం.ఉపాధ్యాయ వృత్తిలో లింగ సమానత్వాన్ని పెంపొందించే సమగ్ర విధానాలు చాలా ముఖ్యమైనవి. విభిన్నమైన టీచింగ్ వర్క్‌ఫోర్స్‌లు వారు సేవలందించే కమ్యూనిటీలను ప్రతిబింబిస్తూ విద్య యొక్క ఔచిత్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తాయి. ఉపాధ్యాయ వృత్తిలో పురుషులను నిమగ్నం చేస్తున్నప్పుడు నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించడం, ముఖ్యంగా ప్రారంభ సంవత్సరాల్లో విద్యలో, క్లిష్టమైనది. లింగ-సమతుల్య టీచింగ్ వర్క్‌ఫోర్స్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం మరియు విద్యా ఫలితాలపై దాని ప్రభావం కలుపుకొని మరియు సమర్థవంతమైన విద్యా వ్యవస్థలను రూపొందించడంలో కీలకమైనది.వేతనాలు, పని పరిస్థితులు మరియు విద్యలో పెట్టుబడి పెంపుదల ఉపాధ్యాయుని శ్రేయస్సు మరియు ప్రేరణను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. నిర్ణయం తీసుకోవడంలో ఉపాధ్యాయులను చేర్చుకోవడం మరియు సహకార పాఠశాల సంస్కృతిని పెంపొందించడం నాణ్యమైన అధ్యాపకులను ఆకర్షించగలదు మరియు నిలుపుకోవచ్చు. అనుభవశూన్యుడు ఉపాధ్యాయులలో తగినంత పెట్టుబడి పెట్టడం వలన అట్రిషన్ తగ్గించవచ్చు మరియు కొరతను స్థిరంగా పరిష్కరించవచ్చు. సమర్థవంతమైన సంస్కరణలను అమలు చేయడానికి ఈ చర్యల యొక్క సూక్ష్మ వివరాలను మరియు బోధనా ప్రకృతి దృశ్యంపై వాటి సంభావ్య ప్రభావాన్ని అన్వేషించడం చాలా అవసరం. 2030కి చేరుకుంటున్న తరుణంలో ఉపాధ్యాయుల కొరత పెద్ద సవాలుగా నిలుస్తోంది. ఉపాధ్యాయులపై యునెస్కో-టీచర్ టాస్క్ ఫోర్స్ యొక్క ప్రపంచ నివేదిక భయంకరమైన గణాంకాలను బహిర్గతం చేసింది. ఈ కొరత కేవలం సంఖ్య కాదు: ఇది ప్రపంచవ్యాప్తంగా విద్యా వ్యవస్థలను బలహీనపరిచే సంక్షోభం. ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత ప్రభావం తీవ్రంగా ఉంది, ఇది పెద్ద తరగతి పరిమాణాలు, అధిక భారం ఉన్న విద్యావేత్తలు, విద్యాపరమైన అసమానతలు మరియు విద్యా వ్యవస్థలపై ఆర్థిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఈ కొరత విద్యా నాణ్యత మరియు యాక్సెస్‌పై చూపే తీవ్ర ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.ప్రస్తుత ఉపాధ్యాయులకు ఎంత చెల్లించాలో నిర్ణయించడం లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదా ప్రొఫెషనలైజేషన్ కార్యక్రమాలలో పెట్టుబడి పెట్టడం అనేది ఏదైనా విద్యా వ్యవస్థకు కీలకమైన ఆర్థిక నిర్ణయాలు. అదనంగా, అయితే, అనేక దేశాలు కొత్త టీచింగ్ పొజిషన్ల అంచనా వ్యయాలకు కూడా కారణం కావాలి. తాజా అంచనాల ప్రకారం, మరియు SDG లక్ష్యం 4ని చేరుకోవడానికి, అదనపు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం సార్వత్రిక ప్రాథమిక విద్య కోసం US$12.8 బిలియన్లు మరియు సార్వత్రిక మాధ్యమిక విద్య కోసం US$106.8 బిలియన్లు ఖర్చు అవుతుంది. 2030 నాటికి కొత్త ప్రైమరీ మరియు సెకండరీ టీచింగ్ పోస్టుల వేతనాలను కవర్ చేయడానికి అవసరమైన అదనపు ఫైనాన్సింగ్ వార్షికంగా US$120 బిలియన్లకు చేరుకుంటుంది. డెల్లాయిట్ యెస్సె 2023-24 సంవత్సరానికి గాను విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. దేశంలోని స్కూళ్లలో దాదాపు 27 కోట్ల మంది విదార్థులు అడ్మిషన్ తీసుకున్నారు. వీరిలో 52 శాతం అబ్బాయిలు, 48 శాతం అమ్మాయిలు. మరోవైపు వీరికి బోధించడానికి దేశంలో 11.3 కోట్ల మంది టీచర్లున్నారు. అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్ లో 16,29,781 మంది టీచర్లున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో రాజస్థాన్ (913,050), మహారాష్ట్ర (836,261), తమిళనాడు (817,142), మధ్యప్రదేశ్ (686,599) రాష్ట్రాలున్నాయి. చూడడానికి టీచర్లు ఎక్కువ మంది ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ పరిశీలన చేస్తే.. నిజం ఆందోళన కలిగించేలా ఉంది. ఎందకంటే దేశంలో పది లక్షలకు పైగా టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నీతి ఆయోగ్ రిపోర్ట్. వీటిలో అధిక శాతం గ్రామీణ ప్రాంతాల్లోనే ఖాళీలున్నాయి.ఫలితంగానే ప్యూపిల్(స్టూడెంట్)-టీచర్ నిష్పత్తి చాలా అధిక వ్యత్యాసంలో ఉంది. బిహార్ లో అత్యధికంగా 45 మంది విద్యార్థులకు ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. అదే లదాఖ్ లో మాత్రం అత్యల్పంగా ప్రతి 7 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. ఢిల్లీ డైరెక్టరేట్ ఆఫ్ ఎడుకేషన్ 2023-24 సంవత్సరానికి గాను విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. గత సంవత్సరం ఒక ఢిల్లీలోనే 9వ తరగతి చదివే పిల్లలు లక్ష మందికి పైగా ఫెయిలయ్యారు.వీటికి తోడు చాలా మంది టీచర్లు ప్రైవేట్ స్కూళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో టెంపరరీ కాంట్రాక్టులపై పనిచేస్తున్నారు. వీరందరూ ఉద్యోగ భద్రత లేకపోవడంతో చాలా మంది అయిష్టంగా పనిచేస్తూ.. వృత్తి పట్ల 100 శాతం నిజాయితీ చూపించడం లేదు. ఫలితంగా నష్టపోతోంది టీచర్లు మాత్రమే కాదు విద్యార్థులు కూడా. యునెస్కో రిపోర్ట్ ప్రకారం.. మధ్య ప్రదేశ్ పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ స్కూల్ ఒక్క టీచర్ మాత్రమే ఉన్నారు. అలాంటి 21,000 స్కూళ్లు ఆ రాష్ట్రంలో ఉన్నాయి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో టీచర్ల కొరత తీవ్రంగా ఉంది. టీచర్లకు జీతాలు తక్కువగా ఉండడం, గ్రామీణ ప్రాంతాల్లో సరైన వసతులు, వనరులు లేకపోవడం, టీచర్ల భర్తీలకు ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకోకపోవడం, టీచర్లకు విద్యాబోధనలో సరైన శిక్షణ (టీచర్ ట్రైనింగ్) ఇవ్వడం.. ఇవే టీచర్ల కొరతకు ముఖ్యకారణాలని విద్యారంగంలో నిపుణులైన ప్రొఫెసర్ జ్ఞానేంద్ర తివారీ, సంజీవ్ రాయ్, డాక్టర్ సంగీత భాటియా అభిప్రాయపడుతున్నారు.విద్యారంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం పై తెలిపన సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించడానికి పూనుకోవాలి.. ఎందుకంటే సరైన విద్యా రంగం అభివృద్ధి లేనిదే దేశాబివృద్ధి సాధ్యం కాదు.

## కేరళ హైస్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం



రుద్రంగి, డిసెంబర్ 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత యోగ ఆసనాలు వేయించారు. దానితో పాటు యోగా వలన కలిగే లాభాలను కరస్పాండెంట్ బాబు నంబియార్ వివరించారు. ఆయన మాట్లాడుతూ.. యోగా చేయడం వలన మెదడు, శరీర భాగాలకు చాలా ఉపయోగం ఉంటుందని అన్నారు. అలాగే ముందస్తుగా గణిత జాతీయ దినోత్సవం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లతిక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, డిసెంబర్ 22, 2024

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## ఒత్తిడి నుండి దూరం చేసే శక్తి ధ్యానానికి మాత్రమే ఉంది

**- అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకల్లో ట్రినిటీ వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

వేగవంతమైన జీవితంలో ఒత్తిడి నుండి దూరం చేసే శక్తి కేవలం ధ్యానంకు మాత్రమే ఉందని ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ బీఈడీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ జ్ఞాన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఒక ప్రత్యేకత ఉందని అందులో ధ్యానము ప్రాణయామము సూర్య నమస్కారాలు శారీరక శక్తి కి మానసిక శక్తి కి ఉపయోగపడతాయని. బిఈడి చాత్రోపాధ్యాయులకు శిక్షణకాలంలో దీనిని ఒక సబ్జెక్టుగా పేర్కొనడం వెనక ప్రధాన ఉద్దేశం అదేనని అన్నారు. బావి ఉపాధ్యాయులుగా విద్యార్థులకు ప్రతిరోజు ఈ శిక్షణనిస్తే విద్యార్థులలో జ్ఞానాభివృద్ధి మెలకువలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగ విన్యాసాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ బుర్ర తిరుపతి,హరి దిలీప్ శర్మ, మధుకర్,పి తిరుపతి,రమేష్,సుజాత,అనురాధ,జ్యోతి,సునిత,శారద తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



రుద్రంగి, డిసెంబర్ 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జాతర అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మహా పడిపూజకు ఆలయ ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీశ్రీ శ్రీమాన్ చక్రవర్తుల పురుషోత్తమచార్యుల చేతుల మీదుగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమన్నీ నిర్వహించారు. వేద పండితుల భజన కీర్తనాలతో అయ్యప్ప స్వామి ఆలయం మారుమోగింది మహా పడిపూజకు వచ్చిన భక్తులు స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ మహా పడిపూజను తిలకించారు.

## రైతు రుణమాఫీ కాలేదంటే రాజీనామాకు సిద్ధం

**- అసెంబ్లీలో కేటీఆర్ కు సవాల్ విసిరిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రైతుల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని,బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలని ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులను రుణమాఫీ పేరిట మభ్యపెట్టి మోసం చేశారని మండిపడ్డారు.రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 4 విడతల్లో రూ.1లక్ష చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదన్నారు.ఇది రైతులను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతోందన్నారు.రుణమాఫీ కాలేదని ప్రతిపక్ష నాయకులు కేటీఆర్ పేర్కొనడం దారుణమని అన్నారు.పదేపదే అబద్ధాలు వల్లించి దానినే నిజంగా చూపే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేటీఆర్ కు దమ్ముంటే పెద్దపల్లి నియోజకవర్గానికి వస్తే దాదాపు 70శాతం రుణమాఫీ జరిగింది చూపిస్తానని విజయ రమణారావు స్పష్టం చేశారు.నిరూపించకుంటే తాను రాజీనామాకు సిద్ధమని అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ కు సవాల్ విసిరారు.లేకుంటే కేటీఆర్ రాజీనామా చేయాలని విజయ రమణారావు డిమాండ్ చేశారు.సన్నవడ్ల కు ఒక్క తన పెద్దపల్లి నియోజకవర్గంలోనే రూ.51 కోట్ల బోనస్ రైతులకు లభిస్తున్నాయని,ఇందులో రూ. 46 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని చెప్పారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతాంగాన్ని నిలువునా ముంచారని మండిపడ్డారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఒక్క చుక్క నీరు అందించలేదని అన్నారు.కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులు తమ ప్రాంతానికి ఇక్కడి నుండి గోదావరి జిల్లాలను తీసుకువెళ్లేందుకే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.మూడేళ్లు కాకముందే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని,లక్షలాది రూపాయలు నీటిపాలు అయ్యాయని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన ప్రాజెక్టు లు నేటికీ చెక్కుచెదరలేదని ఆయన గుర్తు చేశారు.ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై వడ్ల కటింగ్ పేరిట అందినంత దోచుకున్న చరిత్ర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలదని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులుగా గడ్డం రమేష్



జగిత్యాల డిసెంబర్ 21 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి ): తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు తదితర గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో ఐ.ఎన్.టి. సి.యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బుగ్గారం మండలం చిన్నపూరు గ్రామానికి చెందిన గడ్డం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్, జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నందుకు జగిత్యాల జిల్లా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లకు గడ్డం రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప, గోనపల్లి మహేష్, మద్దెల నర్సయ్య, బొజ్జ ప్రకాష్, బాలరాజు, మల్లేశం, లక్ష్మణ్, తిరుపతి, జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



రుద్రంగి, డిసెంబర్ 21, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంటే రెడ్డి తండ్రి రాములు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. చల్మెడ వెంట సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేష్, అంబటి రాములు, దయ్యాల పెద్దులు, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, వేములవాడ పట్టణ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లి లో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు



ఎండపల్లి, డిసెంబర్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎండపల్లిలో ధ్యాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు ధ్యానము యోగ కార్యక్రమాల గురించి ఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీమతి సి అంజనీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విద్యార్థులకు ధ్యానము యోగ ప్రాధాన్యత వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మకంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో ధ్యానం చేయుట అలవాటు చేసుకోవాలని ధ్యానము వలన మనకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని శారీరక మానసిక వికాసం వృద్ధి చెందుతుందని తెలుపుతూ ప్రతి ఒక్కరు వయోభేదం లేకుండా ధ్యానం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ హాఫీజా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహణ

**- ఎంఈఓ గుండేటి రామచంద్రం ఆధ్వర్యంలో**

**- రంగోలి, క్విజ్, వ్యాసరచన, పెయింటింగ్, విభాగాల లో పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం**

ఎండపల్లి, డిసెంబర్ 21 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఇట్టి కార్యక్రమం లో విద్యార్థులకు రంగోలి క్విజ్ వ్యాసరచన పెయింటింగ్ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు విద్యార్థిని విద్యార్థులు వివిధ గణిత పాటలకు నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ గుండేటి రామచంద్రం ఉపాధ్యాయులు ఇనుగుర్తి మునీందర్, రాజ్యలక్ష్మి, నరసింహాచారి, శనిగరపు రవి, జి శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీనివాస్, సరస్వతి ,శారద, ప్రసన్నదీపిక, వెంకటేశ్వర్లు, జ్యోతి, సుధారాణి బొడ్డు ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**- ఊషన్నపల్లి పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం**

**- బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం**

కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్21:(ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఊషన్నపల్లిలోని ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్టినీ,విద్యార్థులు ఉదయాన్నే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాలకు వచ్చి,వారికి నిర్దేశించిన పాఠాలను చక్కగా బోధించారు.ఎల్కేజీ నుంచి ఆరు తరగతులకు సంబంధించిన తెలుగు,ఆంగ్లం,గణితం, పరికరాల విజ్ఞాన సబ్జెక్టులను చక్కగా బోధించారు. పిల్లలు పాఠ్యాంశాలను బోధిస్తుండగా,హెచ్ఎం ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ లు పర్యవేక్షించారు.తాము ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులుగా వ్యవహరించామనే ఆనందంతో పాఠశాల పిల్లలు ఎగిరి గంతులేశారు.



భవిష్యత్తులో బాగా చదువుకుని పెరిగి,పెద్దయ్యాక టీచర్లమవుతామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.స్వయంపాలన కార్యక్రమానికి ముందు పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు.

తరువాత పిల్లలు తయారుచేసిన గణితం టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) ప్రదర్శించారు. మధ్యాహ్నం భోజన విరమానంతరం పాఠశాలలో పనిచేసి,బదిలీపై వెళ్లిన పి.మల్లేష్ అనే టీచర్లను హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్, పిల్లలందరూ కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,పి.మల్లేష్,పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

ఆదివారం, డిసెంబర్ 22, 2024

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## గల్ఫ్ బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత..

మల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి) ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మానాల అశోక్ అనే వ్యక్తి ఇటీవల దుబాయి బస్సు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సూర్గి శ్రీనివాస్ శ్రీనివాస్ గౌడ్, మండల కేంద్రానికి చెందిన ముద్దం సత్యనారాయణ గౌడ్, సిరిపురం రవీందర్, రుద్ర రాంప్రసాద్ ,మోర సతీష్, బద్ది శ్రీనివాస్, మానాల శ్రీనివాస్, కిష్టయ్య, నారాయణ, తదితరులు ఉన్నారు.



## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు



మండలం లో గల తిమ్మాపూర్ తండా లో అభయ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా ఈరోజు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు.దర్శించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,భూక్యా మహిపాల్ నాయక్,బిక్కు నాయక్,దేవేందర్ నాయక్,సంజీవ్ నాయక్,సురేష్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్,టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్,ముక్కెర శ్రీనివాస్,వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,యండి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాల లో గణిత దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21( ప్రజా కలం ప్రతినిధి ) మండలం లోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్,



ములరాంపుర్, ఎర్దండి, కోమటి కోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రాపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రభుత్వ,ప్రవేటు పాఠశాల లో డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా గణిత దినోత్సవాన్ని జరుపుకున్న ఇబ్రహింపట్నం మౌడల్ స్కుల్ లో మాథ్స్ టీచర్స్ లను శాలువ,పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్ , ఉపాధ్యాయులు మహేష్, నరేష్, ఆకు రాజేందర్, శివ ,రాము, రాకేష్ ,అనిల్, గంగాధర్, స్వర్ణలత , సరిత , ప్రణవి,వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మండలం లో.డబ్బా ప్రభుత్వ పాఠశాల లో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా పిల్లల కు హిందీ స్కూల్ అసిస్టెంట్.అల్లకట్టు సత్యనారాయణ. ధ్యానము చేసే విధానం లాభాలు ధ్యానం వల్ల పొందే ప్రశాంతత, ఏకాగ్రత, శాంతి, ఉన్నత మైన అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , ఉపాధ్యాయులు చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్ , వేముల నర్సయ్య. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థికి రూ.36 వేల ఆర్థిక సాయం..

గోదావరిఖని, డిసెంబర్ 21: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నియోజకవర్గ పరిధిలోని నిరుపేద ఎంబీబీఎస్ విద్యార్థి మేకల డార్విన్ కి గడచిన రెండు సంవత్సరాల కాలంగా ప్రతి సంవత్సరం ఖర్చుల నిమిత్తం రూ.36 వేలను వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నారు.



ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ఫౌండేషన్ ఫౌండర్ వాళ్ల హరీష్ రెడ్డి కుమారుని జన్మదినం సందర్భంగా డార్విన్ కి ఆ మొత్తాన్ని హరీష్ రెడ్డి తండ్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వ్యాళ్ళ రామిరెడ్డి అందించారు. అలాగే అమెరికా నుండి హరీష్ రెడ్డి స్పందిస్తూ మూడు సంవత్సరాల వైద్య విద్యను పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలో అడుగు పెడుతున్న డార్విన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో విజయవంతంగా తన వైద్య విద్యను పూర్తి చేసి పుట్టిన ప్రాంతానికి, పేద ప్రజలకు మంచి వైద్యాన్ని అందించే విధంగా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డార్విన్ మాట్లాడుతూ ఎంతో పేదరికంలో ఉన్న నేను వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డి సహకారంతో ఈ మూడు సంవత్సరాల ఎంబీబీఎస్ విద్యను నిరాటంకంగా, పూర్తి చేశానని, భవిష్యత్తులో మంచి డాక్టర్ గా రాణించి హరీష్ రెడ్డికి, అలాగే రామగుండం ప్రాంతానికి మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ పెద్దపల్లి జిల్లాస్థాయి టోర్నమెంట్స్ శనివారం సాయంత్రం ముగిసాయి.వాలీబాల్,ఖోఖో,కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందిన జట్ల విజేతలకు ఎమ్మెల్యే విజయరమణా రావు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగి ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకే సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ టోర్నమెంట్స్ ను ప్రవేశపెట్టారని చెప్పారు.ఇది క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందన్నారు.క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇటీవల శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తీసుకున్నామని చెప్పారు.క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన సుల్తానాబాద్ లో క్రీడారంగం అభివృద్ధికి మునుముందు కూడా తనవంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.రవీందర్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్,డివైఎస్ఓ సురేష్,ఎస్జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్,ఎంపీడీవో,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు,పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి శరీర దానం..

### - నేత్రదానంతో ఇద్దరికి కంటి చూపు - సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న కుటుంబం

### - గౌరవంగా స్వీకరించిన సిమ్స్ అనాటమీ విభాగం



గోదావరిఖని, డిసెంబర్ 21: (ప్రజా కలం ప్రతినిధి) నేత్రాదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించడం తోపాటు.. వైద్య కళాశాలకు శనివారం సింగరేణి మాజీ కార్మికుని మృతదేహాన్ని దానం చేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకొని స్ఫూర్తిగా నిలిచారు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మృతుని కుటుంబ సభ్యులు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8వ కాలనీకి చెందిన దాసారపు మోహన్(59) అనే మాజీ సింగరేణి కార్మికుడు, అనారోగ్య కారణాలతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భర్తను కోల్పోయిన విషాదంలో ఉన్న సింగరేణి డిస్పెన్సరిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న మృతుని భార్య ఏవీ. రమణ, కూతురు, అల్లుడు డాక్టర్ వినీషా – అవినాష్, కూతురు అశ్విని సమాజహితం కోసం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడా నికి.. సదాశయ ఫౌండేషన్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మృతుని నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో సేకరించి, నేత్రాలను హైదరాబాద్ కు తరలించారు. అలాగే వైద్య విద్య పరిశోధనకు దోహదపడాలని మెహన్ పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు, రామగుండం సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భం గా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సిహెచ్. లింగ మూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. మృతుని నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు, ఇద్దరికి చూపునిచ్చి ఆయన చూపును సజీవంగా ఉంచారని, అలాగే వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన విషాదంలో కూడా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం స్ఫూర్తిదాయమన్నారు. పార్థివ దేహాన్ని స్వీకరించిన అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్పన, టెక్నీషియన్లు లక్ష్మణ్ కుమార్, సిద్ధార్థ, తిరుపతితోపాటు కాలేజీ సిబ్బంది, కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిదులు గౌరవ వందనం చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, యోగేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్డి కవిత అనంతరములు, పట్టణ కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, మృతుని బంధువులు అవినాష్, శ్రీనివాసులు, ద్వరకనాథ్, కోటేశ్, మున్నా, లెనిన్ తదితరులు పాల్గొన్నారు. నేత్రాదానం, దేహాదానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి మేర్గు భిష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

# నూతన గనులతో సింగరేణికి ఉజ్వల భవిష్యత్తు..

### - 33వేల కోట్ల రూపాయలు బకాయిలను ఇప్పించాలి

### - ఎంఎండిఆర్ చట్టంతో కొత్త బొగ్గు గనులు ఆలస్యం

### - జిడికె 11వ బొగ్గు గని లో గేట్ మీటింగ్

### - ఏఐటియుసి నాయకులు రాజ్ కుమార్, ఎల్లాగౌడ్,ఆరెల్లి పోషం



గోదావరిఖని, డిసెంబర్ 21: (ప్రజా కలం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం నుంచి సింగరేణి కి రావలసిన 33వేల కోట్ల రూపాయల బకాయిలను ఇప్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి కి సూచించారు. గత పది సంవత్సరాలుగా ఐఎన్టీయుసి యూనియన్ సింగరేణి లో ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో కోల్ బెల్ట్ ప్రాంతంలో సిపిఐ, ఏఐటియుసి మద్దతు తో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అండ చూసుకుని నేడు సింగరేణి లో కార్మికులను మభ్యపెడుతూ గుర్తింపు సంఘం ఏఐటియుసి పై విమర్శలు చేయడం మానుకోవాలని వారు పేర్కొన్నారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా అధికారం ఉన్నా, లేకున్నా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు చేసిన చరిత్ర ఏఐటియుసి యూనియన్ దని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి అధికారం లో ఉన్నా, లేకున్నా కొన్ని యూనియన్ లు పనికి రాని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతూ కార్మికులకు ద్రోహం చేస్తున్నారని వారు ఆరోపించారు. అదె విధంగా సింగరేణి లో గనులు మూతపడుతున్నాయని, కొత్త గనులు రావాల్సి ఉందని, ఎంఎండిఆర్ చట్టం వల్ల సింగరేణి కి కొత్త గనులు రావడం లేదని, యాజమాన్యం పాత గనులు మూసివేసి ఓపెన్ కాస్ట్ లుగా మారుస్తున్నారని వారు తెలిపారు. దీని వల్ల సింగరేణి మనుగడ కొనసాగడం కష్టమని, కొత్త గనుల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని, వీటి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఏఐటియుసి ఒత్తిడి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో ఏఐటియుసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం పై ఒత్తిడి పెంచేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో హక్కులు సాధించాలన్న, పోరాటాలు చేయాలన్న ఏఐటియుసి కే సాధ్యమని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సింగరేణి లో ఏఐటియుసి కి గుర్తింపు ఉన్నా, లేకున్నా కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం, సంస్థ అభివృద్ధికి కోసం అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సిద్దమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేశ్, మానాల శ్రీనివాస్, చెప్యాల భాస్కర్, గడ్డం బాలు, తాళ్లపల్లి శ్రీనివాస్, జంజర్ల కళ్యాణ్, గోసుకుల శ్రీనివాస్, మందల కిరణ్, సాయి క్రిష్ణ రెడ్డి,ముడుసు రమేశ్, ఎం.డి.రియాజ్, మండల సత్యనారాయణ, ఆకుల సురేష్, దుర్గం తిరుపతి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ కరాటే..చెస్ పోటీలు

పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) గ్రామస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు,నేడు పెద్దపల్లి జిల్లా స్థాయి కరాటే సెలెక్షన్స్ ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి డివైఎస్ ఓ సురేష్ తెలిపారు.ఇన్చార్జిగా రామస్వామి 9849550521, సంప్రదించాలని, చెస్ పోటీలు15 సంవత్సరాల విభాగంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సుల్తానాబాద్ శ్రీవాణి జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జిగా డి.రవేష్ 89194 57894,టి.ప్రణయ్ 9618336976,జి.వెంకటేష్,9959779827 లను సంప్రదించాలన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని పెద్దపల్లి డివైఎస్ ఓ సురేష్ తెలిపారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను.వైయస్సార్ అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అయన అభిమానులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్, గడ్డం శేఖర్ రెడ్డి, బద్ధం వినయ్ రెడ్డి, గూడ శ్రీకాంత్ రెడ్డి, కంతి ప్రమోద్, దుదిగం గంగాధర్, నోముల రంజిత్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి,తిపిరి అశోక్, స్వామి రెడ్డి తదితర అభిమానులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ గుడిలో చోరీ..

### - రూ.5వేల నగదు,ఆరు తులాల వెండి,బంగారం చోరీ



పెద్దపల్లి,డిసెంబర్ 21:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గుడిలో గల హుండి లో సుమారుగా రూ. 5వేల నగదు,ఆరు తులాల వెండి,బంగారం చోరీ చేసి హుండీని సమీపంలో వదిలి వెళ్ళినట్లు గౌడ సంఘము నాయకులు పేర్కొన్నారు.సంఘటన పై పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారము అందించినట్లు గ్రామ గౌడ సంఘ నేతలు బండారి తిరుపతి గౌడ్ , శ్రీరాముల శంకరయ్య గౌడ్ తెలిపారు.

## బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల ఎన్నిక



కాల్వశ్రీరాంపూర్,డిసెంబర్21:(ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని మీర్జంపేట గ్రామంలోని 141 బూత్ అధ్యక్షునిగా ఉయ్యాల నరేష్,కార్యదర్శిగా పంజల సతీష్,142 బూతు అధ్యక్షునిగా ఉల్లి రమేష్,కార్యదర్శిగా తిరుపతి రెడ్డి లను ఎన్నుకోవడం జరిగిందనిఎన్నికల ఇన్చార్జ్ శీలారపు పర్వతాలు తెలిపారు.ఈ సందర్భంగా పోలింగ్ బూత్ అధ్యక్షుని ఇంటిపై బీజేపీ జెండా ఎగరవేసరు.ఈ కార్యక్రమంలో మండల జిల్లా ప్రబారి పోచం,ఎన్నికల సహించార్జ్ సముద్రాల శ్రీనివాస్,బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్,దాసరి కృష్ణ,బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తో వ్యక్తి ఆత్మహత్య..

మల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి) అప్పుల బాధతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లాపూర్ మండలంలోని వెంకట్రావ్ పెట్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై కె.రాజు తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావు పేట్ గ్రామానికి చెందిన మిట్టపల్లి జీవన్ రెడ్డి గత కొంతకాలం నుండి వేరే రైతుల నుండి భూమిని కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నాడు.పంట సాగుకి అప్పులు చేసి పంట సాగు చేశాడు.తీరాపంట దిగుబడి సరిగా లేక అప్పులు తీర్చలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య మిట్టపల్లి సుజాత పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్సై కె. రాజు తెలిపారు.



# కులం పేరుతో దుషించిన వ్యక్తి పై కేసు నమోదు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 21:
జగిత్యాల జిల్లాకు చెందిన జలగం ఉమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు బుగ్గారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేశారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపినా వివరాల ప్రకారం జగిత్యాల లకు చెందిన వల్లెపు మొగిలి వ్యవసాయ భూమిని జలగం ఉమేష్ సాగు చేసుగున్నాడు ఈ క్రమం లో బుగ్గారం గ్రామానికి చెందిన జక్కుల లింగన్న ఇట్టి భూమి లో ఉన్న పైపు లైన్ ధ్వంసం చేసి,ఫామ్ ఆయిల్ చెట్ల ను కాల్చి వేయడంతో అడ్డు వెళ్లిన ఉమేష్ ను కులం పేరు తో ఇష్టం వచ్చినట్టు తిట్టడంతో పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం వల్ల కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులుగా గడ్డం రమేష్



బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 21: జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నపూర్ గ్రామనికి చెందిన గడ్డం రమేష్ శనివారం రోజున ఫీల్డ్ అసిస్టెన్స్ ల జిల్లా అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నిక. తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వివిధ మండలాల అధ్యక్షులు మరియు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల సమక్షంలో ఐఎన్ టి సి యు అనుబంధ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా గడ్డం రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొన్నం రాజా గౌడ్,జిల్లా కోశాధికారిగా కాసం సంతోష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌడికర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రామడుగు స్వరూప,గోనపల్లి మహేష్,మద్దెల నర్సయ్య,బొజ్జ ప్రకాష్, బాలరాజు,మల్లేశం, లక్ష్మణ్,తిరుపతి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులుపాల్గొన్నారు

# ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన సింగరేణి రెస్క్యూ టీం..



గోదావరి ఖని, డిసెంబర్ 21 : (ప్రజా కలం ప్రతినిధి) ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు జార?ండ్ రాష్ట్రంలోని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ దన్ బాద్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉజ్వల్ థా డైరెక్టర్ జనరల్ మైన్స్ ఆఫ్ సేఫ్టీ పాల్గొని బహుమతులు అందజేశారు. సింగరేణి సంస్థ నుండి పాల్గొన్న టీములు ద్వితీయ బహుమతిని పొందడంతో పాటు అనేక వ్యక్తిగత బహుమతులను కూడ గెలుపొందారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని రెస్క్యూ సేవలలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యాక్టివ్ రెస్క్యూ ట్రెండ్ పర్సన్స్ ను ఘనంగా సన్మానించి బహుమతిని అందజేశారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ నుండి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరరావు సూపర్డెంట్ ఆఫ్ రెస్క్యూ మైన్స్, మాధవరావు ఇన్స్ట్రక్టర్, నరసింహమూర్తి తో పాటు 25 సంవత్సరాలు రెస్క్యూ సర్వీస్ పూర్తి చేసుకున్న పర్సన్స్ దొంత వెంకటేశ్వర్లు, చల్లా రవీందర్ రెడ్డి, ఎలిగేటి ఆనందం నీలం రవి, మహ్మద్ రఫీ భూతల లింగా రావు, కాంతల మల్లారెడ్డి, పెరాల శ్రీనివాస్, అకుల కృష్ణమూర్తి, కన్నం సాంబయ్య,తిరుమల రావు, జిల్లాల సమ్మిరెడ్డి, ఐత శ్రీనివాస్ , బత్తుల రమేష్, మడికంటి శ్రీనివాస్, మహ్మద్ ఖాసిం, కట్కూరి రవీందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య..



మల్లాపూర్ డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి) గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో మనస్థపానికి గురై గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్లాపూర్ మండలం లోని గొర్ట్టె పెల్లి గ్రామం లో చోటు చేసుకుంది. ఎస్సై కె. రాజు తెలిపిన వివరాల ప్రకారం గొర్ట్టె పెల్లి గ్రామానికి చెందిన తోట రాజం (60) గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఎన్ని సార్లు హాస్పటల్ లో చూయించుకున్నా నయం కాకపోవడం తో మనస్థాపనికి గురై గడ్డి మందు తాగడం తో కుటుంబ సభ్యులు హాస్పటల్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.మృతుడి భార్య తోట లక్ష్మి (55) పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై కె. రాజు తెలిపారు.

# శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ...!!

వికారాబాద్ డిసెంబర్ 21(ప్రజాకలం ప్రతినిధి ):
మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, నేడు ప్రతి పరీక్షల్లో వారు సత్తా చూపిస్తున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు.శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు,ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం,శిక్షణ ఫౌండేషన్ మెంటర్స్ యాదయ్య, లక్ష్మీనారాయణ, ఆర్ పిలు వెంకటయ్య, రవీందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు

- భారతదేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి ది
- రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగాఢ నరసింహారావు-మండల అధ్యక్షులు,తానికొండ శ్రీనివాస్,
- ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వర్యులు వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి '52 వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎటపాక వై.ఎస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ.

ప్రజాకలం ప్రతినిధి
ఎటపాక డిసెంబర్ 21
అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ,సీతా పురం, నందిగామ గ్రామాలలో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదినోత్సవ వేడుకలు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు, ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా
సీతాపురం, నందిగామ గ్రామాల లోవై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. అనంతరం స్థానిక నందిగామ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పంచిపెట్టడం తో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంత్రి ప్రగాఢ నరసింహారావు , మండల అధ్యక్షులు తానికొండ శ్రీనివాస్ , జనరంజకమైన పాలన తో జన హృదయాలను గెలుచుకున్నా జననేత జగన్మోహన్ రెడ్డి అని ప్రజా సంక్షేమ పాలన విషయంలో మహానేత వై.ఎస్.ఆర్ కంటే పది అడుగులు ముందుకు వేసి భారత దేశంలో మునుపు ఎన్నడూ లేని విధంగా నవరత్నాలు ద్వార సంక్షేమ పథకాలను తీసుకువచ్చి పేద వారి జీవన చిత్రం మార్చడానికి వాలంటీర్ సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించి, విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేసి రైతాంగానికి భరోసా ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చివేసి ప్రభుత్వ పాలనలో విప్లవాత్మక మార్పులు



తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది అని వారు అభిప్రాయపడ్డారు. అంతేకాక మండల కమిటీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజాక్షేత్రంలో ప్రజలతోనే తమ పయనమని వారి సమస్యల పట్ల పోరాటానికి సిద్ధం అని గడిచిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలోని మంచి మెజారిటీ ఇచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి, ప్రశాంత్, రాష్ట్ర నాయకులు కొవ్వూరి రాంబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పసుపులేటి లక్ష్మణరావు, జిల్లా నాయకులు మాదిరెడ్డి కృష్ణబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు రంబాల నాగేశ్వరరావు,గొల్లపల్లి శివ బాబు నియోజకవర్గ సోషల్ మీడియా సహాయ కన్వీనర్ గోడపర్తి సత్య ప్రకాష్ (చిన్ని) నందిగామ సర్పంచ్ ఇంగిలపు బేబీ, గోమ్ము కొత్తగూడెం సర్పంచ్ పండ కామేశ్వరరావు, మోసం కన్నా రైతు విభాగం నాయకులు గొడపర్తి చిన్న నాగయ్య , కడియాల శేషగిరి,మాణికాల బాలకృష్ణ,చుక్క అప్పల రెడ్డి, యువజన నాయకులు ముదిగొండ వినయ్ అల్లాడి పాపారావు ,యలం సంతోష్, పులుసు కొండలరావు, మోదుగు ప్రసాంత్, మోదుగు ముత్యాలు, నక్కరికంటి సంతోష్, పాలకుర్తి సుందరరావు, గొడపర్తి కృష్ణార్జున రావు,గజ్జల వెంకటరమణ, బుద్ధ కామేష్, పుప్పాల శ్రీను, పులిపాటి ప్రసాద్, గోళ్ళ వెంకట్రావు, చిరంజీవి జయలక్ష్మి, కుమారి,సంపత్ రామారావు,లక్ష్మి ల తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి అభిమానులు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2 రోజు సీఆర్టిల సమ్మెకు మద్దతు తెలిపిన పలు సంఘ నాయకులు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం డిసెంబర్ 21
:ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఆర్టీలు చేస్తున్న సమ్మె 2 రోజుకు చేరుకుంది. ఐటీడీఏ ముందు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 2 వ రోజు సమ్మెలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఆర్టి ఉపాధ్యాయుల డిమాండ్ లైన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2100 మంది ఏదైనా ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్సియల్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేసి, 61 సంవత్సరాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని, అర్హత కలిగిన వారిని రెగ్యులరైజేషన్ చేయాలని, గత 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు



రెసిడెన్సియల్ ఉపాధ్యాయ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టిపిఆర్టీయూ వ్యవస్థాపకులు టిపిపిఎస్సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, టిపిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రవి, టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు రామారావు, బద్రు, నరసింహారావు, రవి యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 21:
అన్నపురెడ్డిపల్లిలోని సాంఘిక, సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను మరియు కళాశాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల అందరితో సమావేశమయ్యారు. హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు. మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు. చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని, హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు. అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా పై చర్యలు తీసుకోవాలి : అఖిలపక్షం

మధిర డిసెంబర్ 21( ప్రజా కలం ప్రతినిధి)
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. శనివారం మధిర కాంగ్రెస్ ఆఫీసు నందు సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా రేపు మధిర లో తెలంగాణ విగ్రహం నుండి మధిర మెయిన్ రోడ్డు మీదగా అంబేద్కర్ సెంటర్ వరకు ఉదయం 1%శీ% గంటలకు నిరసన ర్యాలీ చేయాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ కు సంబంధించిన వారు ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకండి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, షేక్ జహంగీర్, బిట్ర ఉద్దాండయ్యా, బోల్లేద్దు రాజేంద్ర, శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



కోదాడరూరల్ డిసెంబర్ 21(ప్రజాకలం) కోదాడ పట్టణంలోని క్రాంతి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా గణిత పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా గణిత దినోత్సవం ను నిర్వహించారు. గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు చాలా బాగున్నాయి అని, ప్రతిభ అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్ అన్నారు. గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితం పై ఆసక్తి ఉంటే రాణింపు సులభమేనన్నారు. అన్నింటికంటే గణితమే సులభంగా నేర్చుకోవచ్చు అన్నారు ఎగ్జిబిషన్లో నమూనాలని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పాఠశాలలోని విద్యార్థులకు గణితం సంబంధించిన ప్రశ్నలతో పోటీ పరీక్ష ఏర్పాటు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సెంట్రల్ బ్యాంక్ ఫౌండేషన్ డే



మధిర డిసెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి) మధిర పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ కార్యాలయం లో శనివారం ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ జి.సుబ్బారావు మా ట్లాడుతూసెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేది భారతీయులచే పూర్తిగా యాజమాన్యం మరియు నిర్వహించబడే మొదటి భారతీయ వాణిజ్య బ్యాంకు. బ్యాంక్ స్థాపకుడు సర్ సోరాబ్జీ పోచ్ఖానావాలా కలల అంతిమ సాక్షాత్కారమే బ్యాంక్ స్థాపకుడు. స్మాల్ ఇండస్ట్రియల్, హౌసింగ్ లోన్ 8.35% వెహికల్ లోన్ అన్ని బ్యాంక్ కు కంటే తక్కువ వడ్డీ రేటు. మాకు అందరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు కస్టమర్లు పాల్గొని వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం

పాలేరు డిసెంబర్ 21( ప్రజా కలం న్యూస్)



అన్నదమ్ముల గొడవలో అన్నపై తమ్ముడు అతని బార్య దాడి చేయగా మనస్తాపానికి గురైన అన్న పురుగుల మందు తాగిన సంఘటన శనివారం లింగారం తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అన్న వద్యా నగేష్ , తమ్ముడు రమేష్ (36) ఇంటి స్థలం వద్ద గొడవపడ్డారు.రమేష్ అతని బార్య దివ్య, కలసి నాగేశ్వరరావు ను అతని బార్య శైలజ ను కొట్టారు. దీంతో మనస్థాపానికి గురైన నాగేశ్వరరావు తమ్ముడు రమేష్ ఇంటి వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని కుటుంబ సభ్యులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కొట్లాటకు ఆస్తి తగాదాలే కారణమని నాగేశ్వరరావు భార్య శైలజ, ఎస్ఐ నాగరాజు తెలిపారు. తన భర్తను మరిది రమేష్, భార్య దివ్య, మామ సోమ్లు, అత్త పూలి కొట్టడంవల్లే బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని శైలజ ఫిర్యాదు చేశారు.ఈ మేరకు అందిన సమాచారంతో కూసుమంచి పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు.

# నిజాంపేట జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివాస్.



## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా మారింది:శ్రీ కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు CMRF ఆర్థిక సహాయం చెక్కులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అనారోగ్యంతో కార్పొరేట్ వైద్యం చేపించుకున్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని శ్రీశైలం గౌడ్ వివరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండగా మారిందని తెలిపార ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అలీం ఉద్దీన్ అన్సారీ రూ. 60,000/- తలారి సంపంత్ రూ. 60,000/- డి. లక్ష్మి రూ. 12,500/- టీ. కమల రూ. 20,500/- రూ 60,000/- సాంబశివరావు రూ.55,000/- లకు చెక్కులను శ్రీశైలం గౌడ్ అందించారు. ఈకార్యక్రమంలో దుర్గారావు, చాంద్ భాషా, మల్లం శ్రీను, గుబ్బల రమణ, నరేందర్, రజాక్, చోటు, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన స్వర్ణగిరి ఆలయ చైర్మన్లు

### వైకుంఠ ఏకాదశి కార్యక్రమానికి మంత్రికి ఆహ్వానం పలికిన మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణ

### మెయిన్ రోడ్ నుండి ఆలయం వరకు రోడ్లు వేయాలని విజ్ఞప్తి

**యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి)**

యాదాద్రి తిరుమల దేవస్థానం స్వర్ణ గిరి ఆలయ చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు హైదరాబాదులోని రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి



కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జనవరి 10 2025 వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మంత్రిని ఆహ్వానం పలకడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి దంపతులను ఆశీర్వదించి , వైకుంఠ ఏకాదశికి రావాలని స్వామివారి శాలువాలతో సత్కరించి , ప్రసాదాన్ని అందజేసి కోరారు.

అలాగే హైదరాబాద్ వరంగల్ మెయిన్ రోడ్ నుండి ఆలయానికి వచ్చే రోడ్డు ప్రమాదకరంగా ఉందని , వర్షాలు కురిసినప్పుడు రోడ్లు పూర్తిగా బురదమయం కావడంతో బైకులపై వచ్చే భక్తులు ప్రమాదవశాత్తు జారిపడి గాయాల పాలవుతున్నారని , భక్తుల సౌకర్యార్థం రోడ్డును పునరుద్ధరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రోడ్లు వేయడానికి హామీ ఇచ్చారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు మహోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్

**యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి)**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు మహోత్సవం సందర్భంగా శనివారం రోజు సాయంత్రం భువనగిరి



జిల్లా కలెక్టర్ హనుమంతరావు , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. అనంతరం సి. వెంకటేష్ శర్మ గురు స్వామి ప్రధాన తాంత్రి వర్యులు ఆధ్వర్యంలో పంబా ఆరట్టు మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి , భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్ , రత్నపురం బలరాం , ఈరపాక నర్సింహ , కైరంకొండ వెంకటేష్ , ఏవి కిరణ్ , ఉదారి సతీష్ , బోర్ర రాకేష్ , అందె శంకర్ , ఆంజనేయులు , దిడ్డికాడి భగత్ , కొడారి వినోద్ , అనురాధ , ఎల్లమ్మ , తంగేళ్లపల్లి శ్రీవాణి , కోళ్ల గంగాభవాని , చెన్న స్వాతి , వడిచెర్ల లక్ష్మి , వెంకట్ నాయక్ , పచ్చల హేమలత , పడిగెల రేణుక మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పురవీధుల గుండా ఊరేగించి భువనగిరి పెద్ద చెరువులో అఖండ నవాభిషేకములు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.







ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

నిజాంపేట జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జర్నలిస్టు కాలనీలోని చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో కాలనీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో కాలనీ సభ్యుల అందరి ఆమోదం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, జర్నలిస్టు కాలనీ ఫౌండర్ ప్రెసిడెంట్, టియుడబ్ల్యు జే -143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఅస్కాని మారుతి సాగర్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా టియుడబ్ల్యూజే జిల్లా నాయకుడు కొలిపాక వెంకట్, కోశాధికారిగా ఓర్సు లింగస్వామి ఎంపికయ్యారు.

అసోసియే షన్ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు గుంటూరు శేఖర్, దామెర జగదీశ్వర్ గుప్తా, ఉద్దండపురం వెంకటేష్, సిరిగిరి శ్రీనివాస్, ఈనాడు నరసింహాలు వ్యవహరిస్తారు. కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ముక్కర్ల లాలయ్య, నాగేంద్ర చారి, ఉపాధ్యక్షులుగా దేవేందర్ గుప్తా, శ్రీనివాస్, రాముయాదవ్, మల్లికార్జున్, జాయింట్ సెక్రెటరీలుగా కృష్ణ, మారుతికుమార్, కె వి సత్యనారాయణ, పి. శ్రీనివాసరావు, హబీబ్, కార్యవర్గ సభ్యులుగా వార్త గోవిందరావు, కే.లక్ష్మణ్, కే రమేష్, మహేష్, లక్ష్మణ్, మణి, శ్వేతశ్రీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈసందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ... కాలనీలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ అభివృద్ధికి సమిష్టి నిర్ణయంతో అందరి సలహాలు సూచనలతో ముందుకు సాగుతామని వివరించారు.



యాదగిరిగుట్టలో పట్టణం లో నీ 4 వార్డు అంగడి బజార్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే దృశ్యం..........

## యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే.....

యాదగిరిగుట్ట డిసెంబర్ 21 ( ప్రజా కలం ప్రతినిధి)

యాదగిరిగుట్ట పట్టణంలో 4 వ వార్డులో జూనియర్ అసిస్టెంట్ పబ్లిక్ వార్డు ఆఫీసర్ దుంప ఝాన్సీ రాణి. ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఇంటింటి సర్వేలో శనివారం రోజు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట పట్టణ కార్యదర్శి ములుగు నరసింహ.కాటబత్తిని ఆంజనేయులు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి లో మరో ప్రమాద ఘటన

### జలాల్పూర్ చెరువులోకి దూసుకెళ్లిన కారు తృతిలో తప్పిన ప్రమాదం



**భూదాన్ పోచంపల్లి :డిసెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి)**

మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో శనివారం ఒక కారు చెరువులోకి దూసుకెళ్లి ప్రమాదానికి గురైంది. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని హైదర్పూర్ గ్రామానికి చెందిన గూడూరు చంద్రారెడ్డి, సగ్గు ఎల్లారెడ్డి హైదరాబాదు నుంచి పోచంపల్లికి వస్తుండగా జలాల్పురం చెరువు కట్ట వద్ద ప్రమాదకరమలుపు లో కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలవ్వడంతో ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేశారు. ఇటీవల ప్రమాదం జరిగి రోజులు ఐదుగురు మృతి చెందిన ఘటన మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో తహసిల్దార్ ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ను అందజేసిన ఇన్స్పెక్టర్లు

శామీర్ పేట, డిసెంబర్ 21( ప్రజా కలం ప్రతినిధి ) :

దొంగలించబడ్డ, పోగొట్టుకున్న సెల్ఫోన్లను ఆ బాధితులకు శామీర్ పేట ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, డి ఐ గంగాధర్లు శనివారం అందజేశారు. గత మూడు నెలల్లో దొంగలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లకు 52 ఫిర్యాదులు రాగా వాటిలో సి ఈ ఐ ఆర్ ఆన్లైన్ పోర్టల్ లో ఫిర్యాదులను నమోదు చేయగా అందులో ఇప్పటివరకు 32 ఫోన్ లను రికవరీ చేసి నట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసిన సెల్ఫోన్లను ఇన్స్పెక్టర్ శ్రీనాథ్, డి ఐ గంగాధర్ అందజేశారు. ఈ సందర్భంగా అట్టి ఫోన్ యజమానులు పోలీసువారికి కృతజ్ఞతలు తెలిపినారు.




### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే పాలేరు నియోజకవర్గం కేంద్రం కూసుమంచిలో

# సెమీ క్రిస్మస్ వేడుకలు



పాలేరు డిసెంబర్ 21( ప్రజా కలం న్యూస్) పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు, క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్, కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కు కాంగ్రెస్ నేత కొప్పుల చంద్రశేఖర్ పరామర్శ

ఖమ్మం డిసెంబర్ 21( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని శనివారం ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. శనివారం ద్వారకా నగర్ లోని వారి నివాసానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వెళ్లి స్వామి రమేష్ ను పరామర్శించారు.

స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

ఖమ్మం డిసెంబర్ 21(ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగరంలోని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత జిల్లాలో వివిధ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత.. సాయంత్రం 4గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు శనివారం రాత్రి ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

# పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరా

- కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన దరఖాస్తులు
- నేరుగా రోగుల ఖాతాల్లో జమ చేస్తున్న సర్కార్
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 21,(ప్రజా కలం)

పేద రోగులు కార్పొరేట్ వైద్యం చేయించుకున్న తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి వారికి చేయూత నందిస్తూ ఆర్థికంగా సహాయ పడుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.

నియోజకవర్గంలో పలువురు రోగులు లబ్ధిదారులకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కేఎల్ఆర్ తుక్కుగూడ కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ బ్రోకర్స్ లేకుండా నేరుగా రోగులకు, వారి కుటుంబ సభ్యులకు బ్యాంకు ఖాతాల్లో సీఎం రేవంత్ రెడ్డి గారి సర్కార్ జమ చేస్తుందని తెలిపారు. వైద్య ఖర్చులతో సతమతం అవుతున్న వారికి కొద్దిగా సాంత్వన చేకూర్చుతుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోగుల పట్ల మానవతా దృక్పథంతో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం అందిస్తున్నామని కిచ్చెన్న చెప్పారు.

గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహా నిధి దరఖాస్తులు రెట్టింపు అయ్యాయని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. తన తుక్కుగూడ కార్యాలయంలో నిరంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ఫైల్స్ చూసేందుకు వైద్య సహాయం కోసం వచ్చే వారి కోసం ప్రత్యేకంగా డెస్క్ ఏర్పాటు చేశామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ను అందజేస్తున్న కేఎల్ఆర్

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం, డిసెంబర్ 21, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కుండే కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మహేశ్వరం మండల మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, డబిల్ గుడా మాజీ సర్పంచ్ శంకర్, కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాద మల్లా రెడ్డి, మండల్ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బీజేవైఎం నాయకులు కుండే సురేష్, భరత్, రాఘవేందర్, మహేందర్, మంత్రి ముత్యం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేద్దాం

### క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ మధుమోహన్

మహేశ్వరం, డిసెంబర్ 21,(ప్రజా కలం)



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి నాయకులు తన యొక్క క్రియాశీలక సభ్యత్వాన్ని సభ్యత్వ కార్యక్రమం ద్వారా బిజెపిలో చేర్చినటువంటి వారి లిస్టుని జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్ కి ఈరోజు అందించడం జరిగింది ఇలా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కానుంది అని చెప్పి ఈ సందర్భంగా బిజెపి నాయకులు మధుమోహన్ తెలియజేశారు.

## జిల్లా చీఫ్ మినిస్టర్ కప్పు సైకిలింగ్ పోటీలను ప్రారంభించిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్



మహేశ్వరం, డిసెంబర్ 21, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా చీఫ్ మినిస్టర్ కప్పు సైకిలింగ్ పోటీలలో భాగంగా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలోని ఈ పోటీలు ప్రారంభం కావడం జరిగింది. ఈ పోటీలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సైక్లింగ్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ పాల్గొన్నారు. కౌన్సిలర్స్ రాజమొని రాజు, జపాల భావన సుధాకర్ అదేవిధంగా తెలంగాణ ఒలంపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఇస్తున్నారా

- తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇస్తున్నారా
- ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్

ఆమనగల్, డిసెంబర్ 21,(ప్రజా కలం)

ఇందిరమ్మ గృహాలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఇస్తున్నారా,తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇస్తున్నారా అని ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్



ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అమంగల్ పట్టణంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వాన్ని అడగడం జరిగింది ప్రజల చేత ఎన్నుకున్న మాజీ స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు వారిని పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అధికారులు ఇల్లు ఇల్లు తిరిగి సర్వే చేయడం ఎంతవరకు కరెక్ట్ కాంగ్రెస్ పార్టీ నుండి నిధులు ఇస్తున్నారా.. రాష్ట్ర ఖజానా నుంచి నిధులు ఇస్తున్నారా.. ముందు అధికారులు తేల్చాలి స్థానిక ఎన్నికలు పెట్టకుండా తాజా మాజీ స్థానిక ప్రజా ప్రతినిధులను పక్కనపెట్టి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సర్వే చేయడం కరెక్టు కాదు మీకు చేతనైతే ఎన్నికలు పెట్టండి కాంగ్రెస్ పార్టీ నాయకులను స్థానిక ప్రజా ప్రతినిధులను చేయండి లేకపోతే అధికారులు బలి అవుతారని తస్మాత్ జాగ్రత్త బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డె. వెంకటేష్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్,మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలతోనే పార్టీ మరింత పటిష్టం చేయాలి

### ప్రజా సంక్షేమం విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలి



- బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి
- బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షుడు మాధవాచారి
- బిజెపి నాగిరెడ్డిపల్లి గ్రామ కమిటీల ఎన్నిక

మహేశ్వరం, డిసెంబర్ 21, (ప్రజా కలం)

బూత్ కమిటీలతోనే పార్టీ మరింత పటిష్టం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధోజు మాధవచారి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి గ్రామ బూత్ 381 నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు. బూత్ ఎన్నికల అధికారిగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు అంజయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో భూత్ కమిటీలు పటిష్టంగా ఉంటేనే అధికార కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు కానందున గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని కేంద్ర ప్రభుత్వం పీఎం మోడీ పంపే నిధులు పథకాలు గురించి ప్రజలకు తెలియజేయాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో మండలాల్లో అత్యధికంగా సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు అన్ని బిజెపి అభ్యర్థులు గెలిచేటట్లు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బసవ పాపయ్య గౌడ్,మిద్దే సుదర్శన్ రెడ్డి, మనోహర్,మాధవ్, నరసింహ, కిషన్ నాయక్, కృష్ణ నాయక్, చెన్నారెడ్డి, సురేందర్ చారి, యాదయ్య, మిద్ది సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి నాగిరెడ్డిపల్లి గ్రామ కమిటీ**

బిజెపి నాగిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కడాల రాజు ,ప్రధాన కార్యదర్శి అంగోత్ రాజేష్



బిజెపి కిసాన్ మోర్చా కమిటీ అధ్యక్షుడు బిర్లా మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఏర్పుల యాదయ్య

బిజెపి బూతు మహిళ మోర్చా కమిటీ

కోడూరి సుజాత ,చేకూరి మీన

ఓబీసీ బూత్ కమిటీ

పొంగు వాల శ్రీశైలం,కడల వెంకట రాములు

బిజెపి గిరిజన మోర్చా బూత్ కమిటీ

కట్రావత్ రమేష్, అంగోత్ సంతోష్

కమిటీలను ఏన్నుకున్నారు. ఈ కార్యక్రమం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం ఆదర్శ పాఠశాలలో ప్యానెల్ టీమ్ సందర్శన

### ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన రంగారెడ్డి ప్రిన్సిపాల్స్ బృందం తనిఖీ

### మోడల్ స్కూల్ మహేశ్వరం ప్రిన్సిపాల్ ఇ.గోపి

మహేశ్వరం, డిసెంబర్ 20,( ప్రజా కలం)

తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్యానెల్ ఇన్స్పెక్షన్స్ లో భాగంగా శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ మహేశ్వరం పాఠశాలను రంగారెడ్డి ప్రిన్సిపాల్స్ బృందం తనికీ చేయడం జరిగింది. ప్యానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా గున్ గల్ మోడల్ స్కూల్ నుండి ప్రిన్సిపాల్ లావణ్య పాలమాకుల ప్రిన్సిపాల్ రజిని శంకర్ పల్లి ప్రిన్సిపాల్ శోభ పాఠశాలను సందర్శించడం జరిగింది. ప్రిన్సిపాల్స్ బృందం పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన శైలి,పాఠ్య ప్రణాళికలు,విద్యార్థుల ప్రాజెక్ట్ అంశాలను మరియు విద్యార్థుల సాధించిన ఫలితాలను పరిశీలించడం జరిగింది.

అలాగే రాబోవు పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగిందని మోడల్ స్కూల్ మహేశ్వరం ప్రిన్సిపాల్ ఇ.గోపి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# యువతి స్కూటి వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టిన : క్రేన్ వాహన డ్రైవర్




రాజేంద్రనగర్ డిసెంబర్ 21,(ప్రజా కలం)

సెల్ ఫోన్ మాట్లాడుతూ క్రేన్ వాహనాన్ని నడుపుతూ ఓ డ్రైవర్ ముందు వెళ్తున్న స్కూటి వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టాడు. దీంతో స్కూటీ పై నుండి కింద పడ్డ యువతి తీవ్ర గాయాలకు గురైంది. ప్రమాదం జరిగిన వెంటనే క్రేన్ డ్రైవర్ వాహనాన్ని అదే వేగంతో పారిపోయేందుకు ప్రయత్నించాక స్థానికులు వాహనదారులు పట్టుకొని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన శనివారం రాత్రి ఆరున్నర గంటల ప్రాంతంలో రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉన్న ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. టిడిపి చౌరస్తా నుండి రాజేంద్రనగర్ వెళ్లేందుకు యువతీ స్కూటీ పై వెళ్తుంది క్రేన్ వాహనంతో రాజేంద్రనగర్ వైపు వెళ్తున్న డ్రైవర్ వేగంగా వస్తూ సెల్ఫోన్లో మాట్లాడుతూ యువతి వాహనాన్ని వెనుక నుండి ఢీ కొట్టాడు ఈ సంఘటనలో యువతీ తీవ్ర గాయాలకు గురైంది. స్థానికులు యువతని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వాహనంతో పారిపోయేందుకు ప్రయత్నించగా స్థానికులు వాహనదారులు పట్టుకొని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.

# మహేశ్వరం ఆదర్శ పాఠశాలలో ప్యానెల్ టీమ్ సందర్శన

### ఆదర్శ పాఠశాలను తనిఖి చేసిన రంగారెడ్డి ప్రిన్సిపాల్స్ బృందం తనిఖి

### మోడల్ స్కూల్ మహేశ్వరం ప్రిన్సిపాల్ ఇ.గోపి

మహేశ్వరం, డిసెంబర్ 20,( ప్రజా కలం)

తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్యానెల్ ఇన్స్పెక్షన్స్ లో భాగంగా శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ మహేశ్వరం పాఠశాలను రంగారెడ్డి ప్రిన్సిపాల్స్ బృందం తనికీ చేయడం జరిగింది. ప్యానెల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా గున్ గల్ మోడల్ స్కూల్ నుండి ప్రిన్సిపాల్ లావణ్య పాలమాకుల ప్రిన్సిపాల్ రజిని శంకర్ పల్లి ప్రిన్సిపాల్ శోభ పాఠశాలను సందర్శించడం జరిగింది. ప్రిన్సిపాల్స్ బృందం పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన శైలి,పాఠ్య ప్రణాళికలు,విద్యార్థుల ప్రాజెక్ట్ అంశాలను మరియు విద్యార్థుల సాధించిన పలితాలను పరిశీలించడం జరిగింది.

అలాగే రాబోవు పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్షలలో ఉత్తమ పలితాలు సాధించడానికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయడం జరిగిందని మోడల్ స్కూల్ మహేశ్వరం ప్రిన్సిపాల్ ఇ.గోపి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సిరిగిరిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 21, (ప్రజా కలం)


సర్వేను పరిశీలిస్తున్న మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సిరిపురం గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి స్వయంగా పరిశీలించి సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే అమీర్పేట్ గ్రామ పంచాయతీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనఖీ ద చేసారు. నర్సరీ ని పరిశీలించారు.

# కాంట్రాక్టరు లను వెతికి పట్టుకొని చర్య తీసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



రాజేంద్రనగర్, డిసెంబర్ 21, (ప్రజా కలం)

మణికొండ భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు పైప్ లైన్ రోడ్డులో గల పెట్రోల్ పంప్ సమీపం నుండి అంజలి గార్డెన్ వీదుల గుండా ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పర్యవేక్షించడానికి కలసి కట్టుగా బిఆర్ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ పాదయాత్రగా బయలుదేరడం జరిగినదని, ఈ దరిమిలా గత ఎన్నికల సమయంలో మాంచి పట్టుగా ఉన్న రోడ్డును అన్యాక్రాంతంగా మున్సిపల్ అనుమతులు మంజూరు ఉండీ లేకుండా ఒక బిల్డర్ రోడ్డు పగలగొట్టి డ్రైనేజీ వ్యవస్థను సమ కూర్చుకోవడం జరిగినదని స్థానిక ప్రజలు వాపోతున్నారు, అప్పటి నుండి మొదలుకొని అట్టి రోడ్డు బాగు చేయడం కొరకు మునిసిపల్ నిధులు దుర్వినియోగ పరుస్తూ కాంట్రాక్టర్లు రోడ్డు బాగు చేయడం అది కాస్త ముందుకు సాగి కొంచం దూరంలో కుంగి పోవడం, మళ్లీ బాగు చేయడం అదీ కాస్త కుంగి పోవడం సర్వ సాధారణ విషయమని ఇట్లాగ్గా పలు మార్లు జరిగినదని ప్రజాభిప్రాయ సేకరణలో తేట తెల్ల మైనదని, ప్రస్తుత పరిస్థితిలో రెండు మూడు చోట్లలో రోడ్డు పూర్తిగా కృంగి పోయినదని ఏ నిమిషములో ఏమి జరుగునో అని రహదారిన వెళ్లే వాహనదారులు భయ బ్రాంతులతో వాహనాలను నడుపుతున్నారని కావున సదరు అధికారులు ప్రమాదం జరుగక ముందే నిద్రావస్థ నుండి జాగృతులై తగిన చర్యలు తీసుకోవాలని, పై పెట్బ్బు సదరు అధికారులు తమకేమీ తెలియనట్లు ముందుకు సాగడం వింతగా వుందని స్థానిక ప్రజలు విస్మయం చెందుతున్నారని, ఇట్టి విషయమై సదరు అధికారులు సరి అయిన పద్దతిలో ఎంక్వయిరీ చేసి కాంట్రాక్టరు లను వెతికి పట్టుకొని చర్య తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ డిమాండ్ చేస్తూ ప్రమాద ఘంటికలు మోగుతున్న స్థలంలో వెంటనే స్పందించి బాగు చేయించాలని లేని యెడల పై అధికారులను కలసి జరుగుతున్న విషయాలు వివరించ గలమని హెచ్చరించడం జరిగింది. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, గుట్టమీది రాఘవేందర్, సంగం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, మల్యాద్రి నాయుడు, ఏర్పుల శ్రీకాంత్, యాలల కిరణ్, దిలీప్ కన్నకంటి, బొడ్డు శ్రీధర్, భానుచందర్, ప్రవీణ్, షేక్ ఆరిఫ్, సుమ, రేఖ, రమణమూర్తి తది తరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

### అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోరా

### శివరాంపల్లి గ్రామంలో జిహెచ్ఎంసి అధికారులు ఉన్నారా లేరా....?

### వెంటనే శివరాంపల్లి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి

రాజేంద్రనగర్, డిసెంబర్ 21,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివరాంపల్లిలో అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులు జరుగుతున్న అధికారులకు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శివరాంపల్లి గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారుల స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న అధికారుల అటువైపు ఎందుకు వెళ్లడం లేదని వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి నార్సింగ్ గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు రామానుజన్






- శ్రీనివాస రామానుజన్ 137 జయంతి వేడుకలు
- కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 21, (ప్రజా కలం)

కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన శ్రీనివాస్ రామానుజన్ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడారు. ప్రపంచ గణిత మేధావి,గణిత శాస్త్ర మాంత్రికుడు, భారతదేశ కీర్తి ప్రతిష్టల్ని ప్రపంచ గణిత శిఖరాలపై ద్విగుణీకృతం చేసిన వారు శ్రీనివాస రామానుజన్ అని పేర్కొన్నారు. విద్యార్థులు రామానుజన్ ని ఆదర్శంగా తీసుకొని చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. చిత్తు కాగితాలపై వేలాది మ్యాథమెటిక్స్ ఫార్ములాల్ని రాసిన ధీశాలి. తన పేదరికం లెక్కలకు అడ్డురాలేదని వైస్ ప్రిన్సిపాల్ వేణుసార్ పేర్కొన్నారు. బట్టల కొట్టులో గుమస్తాగా పని చేసిన అతని కొడుకు అవలీలగా గణిత అనంతాన్ని చాటి చెప్పిన గణిత శాస్త్ర రణధీరుడు 1729 సంఖ్యనే తన పేరు సింబల్ గా మార్చుకున్న మహా మనిషి మన రామానుజన్ అని సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు , లెక్చరర్స్ స్వతాగా బెస్ట్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ అయిన కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి కి శాలువాతో సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమకాంత్, మల్లేష్, రాజేష్ , పరుషరాం,శ్రీనివాస్ , భీమేశ్వర్, లక్ష్మీ కాంత్ సాగర్ ,మహబూబ్ అలీ ,లక్ష్మయ్య మొదలగు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు లేబర్ కార్డ్స్ పంపిణీ చేసిన ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్

కడ్తాల్, డిసెంబర్ 21,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ లేబర్ కార్డు చేపించడం జరిగింది. గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. నిత్యం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం ఎంతో ఆరోగ్యవంతంగా వారు సేవలను గుర్తించి వారు చేసే వృత్తిలో ఆరోగ్యపరమైన సమస్యలు గానీ ప్రమాదం జరిగిన వారికి ఇన్సూరెన్స్ ఉండాలని. ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. వీరికి ఎన్నట్టు ఉండి వారికి మనోధర్యనిస్తూ నేనున్నానంటూ ముందుకొచ్చిన కడ్తాల్ మాజీ ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి 28 మంది గ్రామ పంచాయతీ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగింది. ఈరోజు కడ్తాల్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, వీరి చేతిలో మీదుగా లేబర్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, మాజీ వార్డ్ నెంబర్ మంకీ శీను, మల్లయ్య, బుచ్చయ్య, శ్రీశైలం, కుమార్ గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ లైటింగ్ డివైడర్ లపై ఉన్న చెట్లు జీవం పోసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంపీడీఓ కు అదేశం

మోర్తాడ్, ( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21:

సుంకేట్ గ్రామంలో ఒక శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో



మోర్తాడ్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ డివైడర్ ల పై సుందరీకరణ మరియు పచ్చదనం కోసం నాటిన చెట్లు ఎండిపోవడం చూసి ఆగి పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.. అక్కడి నుండే స్పెషల్ ఆఫీసర్ మోర్తాడ్ ఎంపీడీఓ కి ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే వేముల ప్రస్తుతం చెట్లకు సరిగ్గా నీళ్లు పట్టక చెట్లు అన్ని ఎండిపోతున్నాయి ,క్రమం తప్ప కుండా నీళ్లు పట్టి మళ్ళీ నేను వారానికి వచ్చే లోపు చెట్లు అన్ని జీవం పోసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంపీడీఓ ను ఆదేశించారు.

## వంట పాత్రలను శుభ్రంగా కడగాలి ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్

కమ్మర్ పల్లి,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21:

పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే ముందు వంట పాత్రలను శుభ్రంగా కడగాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. శనివారం కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను ఆయన తనిఖీ చేశారు. శుభ్రమైన వాతావరణంలో కలుషితం కాకుండా మధ్యాహ్న భోజనాన్ని సిద్ధం చేయాలని నిర్వహకులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కలిసి ఎంపీడీవో మధ్యాహ్న భోజనాన్ని చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం పూర్తయిన తర్వాతవంట పాత్రలను శుభ్రంగా కడిగి ఉంచాలని, వంట చేసే ముందు మరోసారి వాటిని శుభ్రంగా కడగాలని సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు చేశారు. తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలంటూ ముంబైలో భారీ ప్రదర్శన

ముంబై, ( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారిని రాజ్యసభలో అవమాన పరిచిన హెూంశాఖ మంత్రి అమిత్ షా కు విరుద్ధంగా వామపక్షాలు సామాజిక సంస్థల ఐక్య నిరసన ర్యాలీ ఘనంగా సాగింది. శనివారం తూర్పు దాదర్ రాజగృహ నుంచి రైల్వే స్టేషన్ పొడువునా చైత్యభూమి వరకు ర్యాలీ



నిర్వహించారు. ఇందులో మనువాదానికి విరుద్ధంగా ప్లకార్డులు, అంబేద్కర్ తైలచిత్రాలు చేత పట్టుకొని, డప్పుల మోతలతో, నీలి – ఎర్ర జెండాలతో కార్యకర్తలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఇటీవల మహారాష్ట్రలోని పర్భానీ జిల్లాలో దళితులపై పోలీసుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వక ప్రకటన చేసినందుకు అమిత్ షా రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆక్రోశాన్ని వెలిబుచ్చారు. ఈ ర్యాలీకి అన్ని వామపక్షాలు, ప్రముఖ నాయకులు, సోదర సంఘాల సభ్యులు భారీగా తరలివచ్చారు.

## ఘనంగా సర్ సివి రామానుజన్ జయంతి ఉత్సవాలు

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 21.

రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా గణిత పితామహుడు సర్ సివి రామన్ జయంతి




దినోత్సవ సందర్భంగా పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి హాజరై కార్యక్రమాని కొనసాగించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని అన్ని పాఠశాలలో కెల్లా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జి గోవర్ధన్, ఉపాధ్యాయులు యాదయ్య, రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ శర్మ, మహేష్, మంజుల, నవీన్ కుమార్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాల్సిందే

### తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ కేశవులు డిమాండ్..



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21:

రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. ఎస్ఎస్ఏలో పనిచేస్తున్నపది విభాగాలకు చెందిన ఉద్యోగులు న్యాయంగా వారికి రావాల్సిన సౌకర్యాల కోసం అనేకేండ్లుగా ఉద్యమాలు చేస్తూ నేడు సమ్మెలో ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తోందని. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగుల ధర్నా టెంట్లకు వద్దకు వచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షుడు హెూదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హామీ యిచ్చి పట్టించుకోవడంలేదని తెలంగాణ మేధావుల సంఘం చైర్మన్ డాక్టర్ బి కేశవులు ఆరోపించారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు చేస్తున్న ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ కేశవులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం దాటినా ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వ కార్య చరణ లేదు. వివిధ సంఘాల కింద ఉన్న ఉద్యోగులందరూ జేఏసీగా ఏర్పడి సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి వెళ్లినా కూడా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడం లేదు. ఉద్యోగులకు భరోసా కల్పించే చర్యలు తీసుకోవడం లేదని డాక్టర్ కేశవులు ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస వేతనం, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ...

సర్వ శిక్ష ఉద్యోగులు. కోరుతున్న న్యాయ, ధర్మబద్ధమైన డిమాండ్స్ కోసం సమ్మె చేసే పరిస్థితి ఏర్పడటం బాధాకర మని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు సాధారణంగా ఉన్న సేవలను వీరు ఉపయోగించుకునే పరిస్థితి లేదు. సాధారణ సెలవులు, ప్రసూతి సెలవులు కూడా పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. ఇక పీఎఫ్, ఈఎస్ఐ లాంటివి లేనే లేవు. హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, న్యాయబద్ధంగా రావాల్సిన రక్షణ పథకాలు కూడా రావటం లేదు. పదేండ్లుగా ఈ సంస్థల అభివృద్ధి కోసం, పేద పిల్లల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఉద్యోగులు, వర్కర్స్ రెగ్యులరైజ్ చేసే ఉద్దేశమే ప్రభుత్వాలకి లేదు అనిపిస్తుంది. మణిపూర్, పంజాబ్, త్రిపుర, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ బేసిక్ పే చెల్లిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం కూడా దక్కటం లేదు. వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే ఎస్ ఎస్ సి (సర్వ శిక్ష అభియాన్)ను విద్యాశాఖలో విలీనంచేయాలని, అందరినీ రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం, బేసిక్ పేని నిర్ణయించాలని, ఈ ఎస్ఐ, పీఎఫ్ వైద్య తదితర సౌకర్యాల కోసం ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని డాక్టర్ బి కేశవులు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్



నిజామాబాద్, ( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21 :

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం సాయంత్రం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ నెల 22న (ఆదివారం) లాంఛనంగా ప్రారంభోత్సవం చేసిన అనంతరం జీజీహెచ్ లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రులు, వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష జరుపనున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జీజీహెచ్ ను ముందస్తుగానే శనివారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాల్సిందిగా సంబంధిత మంత్రికి నివేదిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు సగటున 2000 మంది వరకు రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరును మెరుగుపర్చేలా అవసరమైన వైద్యులు, సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు మంజూరు చేయాల్సిందిగా వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తెస్తామని తెలిపారు. ఆసుపత్రిని నిర్మించి సుమారు 14 సంవత్సరాల కాల వ్యవధి అవుతున్నందున నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాగా, మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలోనే పేదోడి సొంతింటి కళ సాకారం

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్21.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి సర్వే యాప్ ద్వారా అర్హులను గుర్తించేందుకు మండల పరిధిలోని కొనాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే కొనసాగుతుంది. ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయాలని అవసరమైన భూమి పత్రాలు, ఆహార భద్రతకార్డు, ఇంటి యజమానురాలు ఫోటో సేకరిస్తున్నామన్నారు. తద్వారా యాప్ లో పొందుపరచి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శి రవీందర్, గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వినోద్, పంచమి రామస్వామి, మిద్దె బాబు, మైలుగారి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## టిసిఏ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ టోర్నీ

గజ్వేల్:21 డిసెంబర్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే జనవరిలో తెలంగాణ గోల్డ్ కప్ 2025 క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు



అసోసియేషన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి,వెస్ట్ జోన్ ఇంచార్జ్ హరిచంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ తో పాటు 32 జిల్లాల్లో ఈసారి తెలంగాణ గోల్డ్ కప్ పేరుతో క్రికెట్ సంబరాలు నిర్వహిస్తామని ముందుగా నమోదు చేసుకున్న 32 జట్లకు మాత్రమే అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే టోర్నీలో టాలెంట్ సెర్చ్ సైతం చేపట్టనున్నట్లు తెలిపారు. విజేతకు జట్టుకు రూ.50వేలు, రన్నరప్ జట్టుకు రూ.25 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని మిగతా వివరాల కోసం 8501929739,7780596892 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పాడి కౌశిక్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంగారావు

కూకట్ పల్లి, డిసెంబర్ 21, ప్రజా కలం ప్రతినిధి:

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా



శేర్లింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలసి కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి తినిపించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.

## మల్కాజిగిరి లో తథాగత్ బుద్ధ విహార్ నూతన కమిటీ ఎన్నిక

మల్కాజిగిరి,డిసెంబర్ 21 (ప్రజా కలం ప్రతినిధి) మల్కాజిగిరి మల్లికార్జున్ నగర్ లోని తథాగత్ విహార నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. కమిటీ



అధ్యక్షులుగా ఎన్ ఎన్ అనంతరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్ ఎల్లన్న, ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్ జాదవ్,సంయుక్త కార్యదర్శిగా దినేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డాక్టర్ మహేందర్ జాదవ్, కోశాధికారిగా డాక్టర్ సాయినాథన్ సోట్ టక్కె, సహాయ కోశాధికారిగా హర్ష ఆర్ కె లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. ఈ కమిటీ కమిటీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుంది అన్నారు.ఖ

## బింగిస్వామి దంపతులను సన్మానించిన రామకోటి రామరాజు

గజ్వేల్:21 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో శనివారం నాడు



తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజెయూ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కురుమ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి కురుమ జన్మదిన పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బింగి స్వామి దంపతులను శాలువాతో సత్కరించి భద్రాచల ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ బింగి స్వామి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతూ, సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ కురుమ సమాజానికి సహాయ సహకారాలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్న బింగిస్వామి కురుమ జన్మదిన సందర్భంగా వారికి చిరు సత్కారం చేయడం జరిగిందని అన్నారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యాలయంలో ఘనంగా అయ్యప్ప పూజ

మల్కాజిగిరి,డిసెంబర్21, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అతని కుమారుడు మర్రి ధీరన్ రెడ్డి కన్య స్వామి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తి గీతాలు పాటలు ఆకట్టుకున్నాయి అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ పూజలో మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్పొరేటర్ లు,నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు.



# బాల హనుమాన్ ఆలయ అభివృద్ధికి 15,025 రూపాయల విరాళం ఇచ్చిన బానోత్ లక్ష్మి



ఎల్లారెడ్డి డిసెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామ బాల హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం సోమర్యాగడి తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని కుంట ముందర తండా కు చెందిన బానోతు లక్ష్మి 15,025 రూపాయల విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు హనుమాన్ ఆలయంలో ఆమె తన ఇద్దరు కుమారులతో కలిసి విరాళానికి సంబంధించిన డబ్బులను అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కోసం తనకు తోచిన సహాయాన్ని అందజేస్తానని ఆమె తెలిపారు. గ్రామంలోని బాల హనుమాన్ ఎన్నో మహిమలు గల దేవుడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కుమారులు బానోత్ పూల్ సింగ్, రేద్యా, ఆలయ కమిటీ సభ్యులు మాలెపు నర్సింలు, గోనె దశరథ్ పాల్గొన్నారు.

# ముగిసిన సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు

గజ్వేల్:21 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని నెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రంజిత్



తెలిపారు. ఈ టోర్నమెంట్ లో బాలికల విభాగంలో, బాలురు విభాగంలో సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం తొగుట మండలం, తృతీయ స్థానం దుబ్బాక, నాలుగవ స్థానం మిడిదొడ్డి. బాలుర విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం రాయపోల్ మండలం, తృతీయ స్థానం గజ్వేల్ అర్బన్ ,నాలుగవ స్థానం సిద్దిపేట రూరల్ విజేతలుగా నిలిచాయ. ఈ కార్యక్రమానికి గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్. విజయరేఖ ఎస్జిఎఫ్ మండల సెక్రెటరీ భవాని, మరియు బి.శ్రీకాంత్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రశాంత్, కనకయ్య, నరేష్, భాను కుమార్, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో మ్యాథమెటిక్స్ డే ఎగ్జిబిషన్

ఎల్లారెడ్డి డిసెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్ స్కూల్లో శనివారం మ్యాథమెటిక్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో



శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ తో పాటు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాంధీ, మ్యాథమెటిక్స్ టీచర్స్ ప్రియదర్శిణి, విద్యారమణ, సునీత, ఉపాధ్యాయులు రాజశేఖర్, బలవంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీ ఎం కప్ కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక.



నాగిరెడ్డిపేట్ డిసెంబర్21ప్రజాకలం

సీ ఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్టు గోపాల్ పెట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ తెలిపారు. శనివారం కామారెడ్డి లో ఈ విద్యార్థులు ఎంపికైనట్టు అధికారాలు సర్టిఫికెట్లు అందించారని ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ లో 9 మరియు 10 వ తరగతి విద్యార్థులు అబ్దుల్ సయీద్, మరియు అబ్దుల్ నమద్ లు కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అలాగే 110 మీటర్ల రన్నింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి మరో ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంటర్ మీడియేట్ విద్యార్థులు ఎం మహేష్,బీ మనోహర్ లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పీఈటీ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

బాల్కొండ,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 21:

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ అదేశాలమేరకు శనివారం బాల్కొండ మండల కేంద్రంలో కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా డి.ఎస్.పి బాల్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు నిశాంత్ మాట్లాడుతూ అమిత్ షా ను తక్షణమే కేంద్ర మంత్రి నుండి బర్తరఫ్ చేయాలని , బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.జై శ్రీరామ్ అంటే సనాతన ధర్మం వస్తుంది, డా.అంబేద్కర్ అంటే భారత రాజ్యాంగం అమలవుతుంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళి,మండల నాయకులు రంజీత్,ఆత్మ గౌరవ్,కౌశిక్,రుచిత్,ఆకాష్,ఆదర్శ్ పాల్గొన్నారు.

# సీఎం కప్ జిల్లా స్థాయి ఖో ఖో విన్నర్ ఎల్లారెడ్డి అర్బన్ టీమ్...

ఎల్లారెడ్డి డిసెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సీఎం క పోటీలలో జిల్లా స్థాయిలో ఎల్లారెడ్డి అర్బన్ ఖో ఖో జట్టు సత్తా చాటింది. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ ఖో ఖో పోటీలలో పాల్గొని మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. అనంతరం వీరికి జిల్లా కలెక్టర్ ఆశిష్



సాంగ్వన్ జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ల చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ఖో ఖో జట్టు సభ్యులతో పాటు పిడి లింగం ను ఎల్లారెడ్డి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నిఖిల్, సురేందర్, పట్టణానికి చెందిన పిడి అతీకుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి





నాగిరెడ్డిపేట్ డిసెంబర్21ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం లోని తాండూర్ త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని కామారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ఆయన దేవాలయ ప్రాశస్తిని ఆలయ కమిటీ ద్వారా తెలుసుకున్నారు. పురాతన రాతి కట్టడమైన ఈ దేవాలయం ఈ ప్రాంతంలో ఉండడం అనేది విశేషమని, మంజీరా నది తీరంలో వెలిసిన ఈ దేవాలయానికి ఎంతో మహిమ ఉన్నదని ఆయన తెలిపారు. అదేవిధంగా ఆలయంలోని సూర్యకాంతి అద్భుతాన్ని చూసిన ఆయన దేశంలో చాలా తక్కువ దేవాలయాలలో మాత్రమే ఇలాంటి నిర్మాణ శైలి ఉంటుందన్నారు. సూర్య రశ్మి ప్రాతః కాలం నుండి సాయంత్రం సూర్యాస్తమయం లో కూడా సూర్య రశ్మి గర్భ గుడిలోని శివ లింగం మీద ప్రసరించడం విశేషంగా ఉందన్నారు.అది మన జిల్లాలో ఉండడం మనకు గర్వ కారణమని, దీన్ని దేశ వ్యాప్తంగా తెలియ జేయవలసిన బాధ్యత ఎంతో ఉందని, ఇంతటి పురాతన కట్టడాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అన్ని హంగుల్లో అభివృద్ధి చేసినట్లయితే మంచి పర్యాటక కేంద్రంగా కూడా ఈ ప్రాంతాన్ని చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

డీఆర్డీఏ అధికారికి సన్మానం

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ మొదటి సారిగా ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయంలో ఆయనకు శాలువ కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మ దత్తు, జిల్లా ఐకెపి డిపిఎం సుధాకర్ ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్, వెంకన్న ఆలయ పూజారి మల్లికార్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేనెప్పుడూ వెలుగుతూనే ఉంటా...

# నన్ను ఆపేదెవరు ?

## - మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో పట్ట పగలు కూడా వెలుగుతున్న సెంట్రల్ లైట్



ఎల్లారెడ్డి డిసెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసానిపేట గ్రామ గేటు వద్ద ఏర్పాటుచేసిన ఐమాస్ (సెంట్రల్) లైట్ రేయి పగలు అనే తేడా లేకుండా వెలుగుతూనే ఉంది. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో పగలు కూడా ఆ లైట్ వెలుగుతుండడంతో ప్రజలు మున్సిపల్ అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బందికి పగలు కూడా సెంట్రల్ లైట్ బంద్ చేసే తీరిక లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి పగలు విద్యుత్ ఆదా చేసేందుకు సెంట్రల్ లైట్ వెలగకుండా ఆపివేయాలని కోరుతున్నారు.

# పేదల కు సంక్షేమ పథకాలు అందేలా చూడడం ప్రభుత్వం బాధ్యత - రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 21, ప్రజా కలం ప్రతినిధి:**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకా నంద నగర్ డివిజన్లోని వీకర్ సెక్షన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్ల పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించడం కోసం సిఓ పాప గౌడ్ తో కలిసి శనివారం పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దానిలో ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు 420 పథకాలు అమలు చేస్తామని చెప్పి మహాలక్ష్మి పథకం, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా పథకాల కింద అప్లై చేసుకోమని దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు పథకం కొరకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసిన 50 మంది ఇక్కడికి వస్తే, దాదాపు 30 మంది వరకు ఇందిరమ్మ ఇండ్లు పథకంలో ఆన్లైన్లో ఎంట్రీ



లేదని చెప్తున్నారని, మిగతా 20 మందిలో కూడా వాళ్ళు ఐదు స్కీం లకి అప్లై చేసుకుంటే ఏదో ఒక స్కీం రెండు స్కీములు మాత్రమే ఆన్లైన్లో ఎంటర్ అయ్యి ఉన్నాయి. ఈ విధంగా మా డివిజన్లో దరఖాస్తు చేసిన వారిలో 40 శాతం కూడా ఎంట్రీ కాలేవని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిపోతాఉంది, అసలు ఇందిరమ్మ ఇల్లు ఎక్కడ కడుతున్నారు, ఎన్ని కడుతున్నారు అన్న క్లారిటీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. ఇప్పటికే అప్లై చేసిన ఫామ్ లో ఎంట్రీలు చేయక ప్రజలు వార్డ్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ అలాగే మీరు పెట్టిన జ్యోతిరావు పూలే ప్రజా భవన్ కి వెళ్లినా కూడా ఎవరు స్పందించడం లేదని చెప్పి ప్రజలు వాపో తున్నారు. కావున ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని, మంత్రులు గాని స్పందించి ఎవరైతే ఆన్లైన్ ఎంట్రీ కానివారు, ఎవరైతే పేద ప్రజలు ఉన్నారో వారందరికీ అవకాశం ఇచ్చి ఈ పథకాలు వాళ్ళందరకి అందే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మీరు కనుక వీలైనంత తొందరగా వీళ్ళకి అవకాశం ఇవ్వకపోతే అందరిని తీసుకొని ముఖ్యమంత్రి నివాసం, డిప్యూటీ ముఖ్యమంత్రి నివసిస్తున్నటువంటి ప్రజా దర్బార్ కి వెళ్లి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, జగదీష్ గౌడ్, రాజశేఖర్, రమేష్ రావు, బాబు, రవీంద్రరావు, నాగార్జున, భారతి చౌదరి, తానారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## - ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్

ఎల్లారెడ్డి డిసెంబర్ 21 ప్రజా కలం ప్రతినిధి : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాల న్నారు. లేకుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజన ఆహార వస్తువులను, బియ్యాన్ని పరిశీలించి ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట తహసిల్దార్ మహేందర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# వస్త్ర ప్రపంచంలో రారాజు వైభవం షాపింగ్ మాల్

**-కొత్తపేటలో వైభవం షాపింగ్ మాల్ ఘనంగా ప్రారంభం**

**- సందడి చేసిన యువ సినీనటి శ్రీలీల**





**హైదరాబాద్,ఎల్.బి.నగర్, డిసెంబర్ 21 (ప్రజాకలం ప్రతినిధి):**
హైదరాబాదు నగరంలోని కొత్తపేటలో వైభవం షాపింగ్ మాల్ ను ఎం.పి. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా అంగరంభం వైభవంగా శనివారం నాడు ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి సినీ నటి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో అతిపెద్ద షాపింగ్ మాల్ గా వైభవం షాపింగ్ మాల్ అవతరించిందనీ ఈ స్టోర్ ను నేను ప్రారంభించడం ఆనందంగా ఉంది అని అన్నారు. పట్టు ఫ్యాన్సీ కంచి ధర్మవరం ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ తో కీడ్స్, ఎత్నిక్ వెర్ మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యములకు ప్రత్యేక వస్త్ర ప్రపంచం వైభవం షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు యం.డి. వలస చలపతి, ఆప్తాబ్ అహ్మద్ కుమార్ మాట్లాడుతూ మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. అందాల తార సినీనటి శ్రీలీలను చూడడానికి ఉదయం నుండి అభిమానులు, పరిసర ప్రాంత యువతి యువకులు బారులు తీరారు. కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతం పండగ వాతావరణం కనిపించింది. ముందుగా శ్రీలీల అభిమానులను చూసి సందడి చేసింది.

ఈ కార్యక్రమంలో మల్రెడ్డి రామ్ రెడ్డి (చైర్మన్-తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్) మరియు రాదా దీరజ్ రెడ్డి (కార్పొరేటర్, ఆర్.కె. పురం డివిజన్) మరియు స్థానిక నాయకులు మరియు వైభవం షాపింగ్ మాల్ యం.డి. వలస చలపతి, ఆప్తాబ్ అహ్మద్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అరెస్టు పై ఊగీసలాట

## బండి సంజయ్ అరెస్టును తలపిస్తున్న వైనం



**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజాకలం ప్రతినిధి):**
అరెస్టు చేసే దమ్ముందా? ఆరోపణలకే పరిమితం అవుతారా? అంటు బీఆర్ఎస్ నేతలు అధికార పక్షాన్ని నిలదీశారు. తాజాగా మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను అరెస్టు చేస్తే తాము జైలుకు వెల్లుతామని స్పష్టం చేశారు కొద్ది మంది బీఆర్ఎస్ నేతలు. నిజానికి అసెంబ్లీలో ఫార్ములా ఈ రేస్ కు సంబంధించిన చర్చ నిర్వహించాలని సభలో బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేసినా అధికార పార్టీ నేతలు మాత్రం కాస్త వెనక్కి తగ్గారు. దీనితో బీఆర్ఎన్ నేతలు సభలో గందరగోలంకు తెరలేపారు. మరోవైపు కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ కేసు విషయంలో హైకోర్టును ఆశ్రయించారు. దీనితో ఈనెల 30 వరకు అరెస్టు చేయవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనితో బీఆర్ఎస్ నేతలకు,కేటీఆర్ కు కాస్త ఊరట లభించిందని చెప్పవచ్చు.

**బీజేపీ నేత అరెస్టును తలిపిస్తున్న కేటీఆర్ కేసు**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో బీజేపీ నేత అరెస్టు విషయంలో ఇదే తీరు కొనసాగింది. తాజాగా కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆయన అరెస్టు చేస్తారని చోరుగా ప్రచారం సాగింది. దీనితో అన్ని అస్త్రాలను సిద్ధం చేసిన ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం బండి సంజయ్ ను అరెస్టు చేసిన జైలుకు పంపింది. తాజాగా కేటీఆర్ అరెస్టు విషయంలో కూడా అదే స్థాయిలో ప్రచారం జాగుతోంది.కానీ ఆనాడు కేసీఆర్ సీఎం హెూదాలో ఉన్నారు.కానీ నేడు అందుకు భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మరో వైపు కేసీఆర్ పై ప్రతీకారం తీర్చుకునేందుకు అన్ని రకాలుగా రేవంత్ ప్లాన్ చేస్తున్నారని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారు. దీనితో మాజీ మంత్రి కేటీఆర్ ను అరెస్టు చేసేందుకు అన్ని రకాలుగా ప్రనాళికలు సిద్ధి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఆయన పై గవర్నర్ తీసుకువెల్లి రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే అరెస్టు చేస్తారని సమాచారం. ఇక కేటీఆర్ పై ఏసీబీ వద్ద కేసులు నమోదులు నమోదు అయినట్లు తెలుస్తున్నా.. ఆయన కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ సైతం రంగంలోకి దిగింది. ఆయన పై ఎన్ని కేసులు నమోదు చేశారు. ఎక్కడెక్కడ అందులో తేదీలు ,ఇటు ఫార్ములా ఈ కార్ రేస్ లో జరిగిన అవినీతి ఎంతా? ఎంతమేరకు నిధులు ఖర్చులు చేశారు అన్న విషయాలన పై ఆరా తీశారు. ఎప్పుడు అరెస్టు చేస్తారు అన్న ప్రశ్న ప్రజల్లో, ఇటు బీఆర్ఎస్ నేతల్లో భయాందోళన కలిగిస్తుంది.

గతంలో బండి సంజయ్ సైతం నన్ను అరెస్టు చేసే దమ్ము ఉందా అని అనాటి ప్రభుత్వంను ప్రశ్నించారు. ఇదిగో అరెస్టు, అదిగో అరెస్టు అంటు కాస్త కాలం గడిచినప్పటికీ, చివర్లో మాత్రం ఆయకు జైలు గూడు మాత్రం తప్పలేదు. తాజాగా కేసీఆర్ విషయంలో కూడా అదే విధానం కొనసాగుతుందా? లేక బేయిల్ తీసుకుని బయట పడతారా అన్న కాస్త అయెూమానికి గురి చేస్తుంది. ఇప్పటికే ఆయన్న అరెస్టు పై వచ్చిన వార్తలతో ముందస్తుగా హైకోర్టును ఆశ్రయించారు. దీనితో హైకోర్టు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఈ డిసెంబర్ 30 వరకు అరెస్టు చేయవద్దని సూచించింది. దీనితో బీఆర్ఎస్ కు అటు కేటీఆర్ కు కాస్త ఊరట కలిగిందని చెప్పవచ్చు. అయినా అరెస్టు చేస్తారా? అరెస్టు చేస్తే జైల్లో యోగా చేస్తాని చెప్పిన నేత ముందుస్తుగా హైకోర్టుకు ఎందుకు వెల్లారో అన్నది మాత్రం ప్రజలు కాస్త గమనించాల్సిన విషయం.కాగా కేటీఆర్ ను అరెస్టు చేస్తే కొద్ది మంది బీఆర్ఎస్ నేతలు సైతం కేటీఆర్ తో పాటు జైలుకు వెల్లుతామని చెప్పడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. దీనితో పోలీసులు కూడా ముందస్తు చర్యలు తీసుకుంటారా ?లేదా? పరిస్థితులను భట్టి కార్యాచరణ సిద్ధం చేస్తారా అన్నది కూడా సవాలుగా మారనుంది.

**అసెంబ్లీ సమావేశాలు..**

అసెంబ్లీ సమావేశాల్లో నేపథ్యంలో కేటీఆర్ అరెస్టు ఆలస్యంకానుందని చెప్పక తప్పదు. అసెంబ్లీ సమావేశాల తర్వాత కొత్త ఎడాదిలో బీఆర్ఎస్ కు భారీ షాక్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా కేటీఆర్ అరెస్టు తో రాజకీయంగా కూడా కలిసి వస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో జైలుకు వెల్లిన రేవంత్ రెడ్డి ఆతర్వాత రాజకీయంగా ఆయనకు కలిసి వచ్చింది. ఏపీ సీఎంగా పనిచేస్తున్న చంద్రబాబు సైతం జైలుకు వెల్లి వచ్చాక ఆరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎంపిక కావడంతో ఇదే విధానంలో కేటీఆర్ కూడా జైలు కలిసివస్తుందని బీఆర్ఎస్ నేతల్లో చర్చసాగుతోంది. ఇంతకీ కేటీఆర్ అరెస్టు ఉంటుందా? లేదా? అన్నది మాత్రం భవిష్యత్తులో తేలనుంది.

### అక్షిత అపార్ట్మెంట్స్ నిర్మాణం వల్ల

# శ్రీకృష్ణ కాలనీవాసులకు అష్ట కష్టాలు



**- టౌన్ ప్లానింగ్ అధికారులారా చర్యలు తీసుకోండి... శ్రీకృష్ణ కాలనీవాసులు**

మల్కాజిగిరి,డిసెంబర్ 21
(ప్రజా కలం ప్రతినిధి)
మల్కాజిగిరి శ్రీకృష్ణ నగర్ కాలనీ పక్కనే గత ఆరు నెలలుగా అక్షిత అపార్ట్మెంట్స్ అండ్ హైట్స్ వారు నిర్మాణాలు చేపడుతున్నారని రాత్రి పగలు చేస్తున్న నిర్మాణ పనుల వల్ల కాలనీలోకి విపరీతమైన దుమ్ము, అర్ధరాత్రిలో పెద్ద పెద్ద శబ్దాలు రావడంతో కాలనీవాసులమంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని దీనిపై చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులకు వినతి పత్రం అందజేసి రాతపూర్వకంగా అందించినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో మరింత ఇబ్బంది ఇక్కడ నెలకొందని కాలనీ వారు అంటున్నారు. అసలే చలికాలం శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడే వారికి ఈ నిర్మాణాల వల్ల వచ్చే దుమ్ముతో రోగాలు మరింత పెరుగుతున్నాయని వృద్ధులు,చిన్నపిల్లలకు ఎన్నో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. నిర్మాణ సమయంలో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా ఐదారు అంతస్తుల నుంచి మట్టి నిర్మాణ వ్యర్థాలు దుమ్మును నేరుగా ఖాళీ ప్రదేశాలకు విసరడంతో కాలనీ అంతా దుమ్ముతో నిండిపోతుందన్నారు. కాలనీలో వంట రూముల్లో, బెడ్ రూమ్ లో మొత్తం దుమ్ము నిండి రోగాల బారిన పడుతున్నామని అర్ధరాత్రి శబ్దాలతో నిద్రలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. చిన్న చిన్న నిర్మాణాలకు వరకు టౌన్ ప్లానింగ్ కింది స్థాయి అధికారులు వెళ్లి అక్రమ వసూలు పాల్పడుతూ విమర్శలకు గురవుతున్నారు కానీ ఫిర్యాదు చేసిన ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవడం లేదని



కాలనీవాసులు విమర్శిస్తున్నారు. నిర్మాణం చేపడుతున్న వారు మాత్రం కొద్దిరోజుల్లోనే పని పూర్తి అవుతుంది దుమ్ము వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం అంటున్నారు.



## శీతాకాల విడిది పర్యటన ముగించుకొని ఢిల్లీ బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజాకలం ప్రతినిధి):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది , పర్యటన విజయవంతంగా ముగిసింది. భారత రాష్ట్రపతి ఈ నెల 17 న హైదరాబాదుకు చేరుకున్నారు. ఈ 5 రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ పనులు, సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ పర్యటన ముగించుకుని శనివారం హకింపేట ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరి,వెళ్ళిన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భారత గనుల మంత్రిత్వ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ , & మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మేడ్చెల్ -మల్కాజగిరి జిల్లా కలెక్టరు గౌతం , ఇతర అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

### శ్రీశ్రీ హెూలిస్టిక్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి లో

# అవివిగో ప్లస్ ఏఐ వైద్య సేవలు

**-తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా విజయవంతం,**

**-63 ఏళ్ల వ్యక్తికి వైద్య సేవలు**

**హైదరాబాద్, డిసెంబర్ 21 (ప్రజాకలం ప్రతినిధి):**
అవివిగో ప్లస్ ఏఐ సాయంతో గుండె సమస్యలను సత్వరమే వైద్య చికిత్స అందించవచ్చని శ్రీశ్రీ హెూలిస్టిక్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా ఆరుపదుల వయస్సులో నారాయణకు స్టంట్ అమార్చినట్లు డాక్టర్ వికాస్ రెడ్డి, డాక్టర్ శ్రవన్ తెలిపారు. గుండె నొప్పితో ఆసుపత్రికి వచ్చిన ఆయనకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన ఉండగా అందుకు రోగి బందువులు నిరాకరించారు. దీనితో AI సాయంతో పనిచేసే IVUS




విధానంలో ఆయకు వైద్య సేవలు అందించి స్టెంట్ అమార్చినట్లు వైద్యులు తెలిపారు. తొలిసారిగా ఈ వైద్య సేవలను విజయవంతంగా నిర్వహించడంతో ఇటు నారాణయణ రావు, వారి కుటుంబలో ఆనందం కనిపించింది. ఇక వైద్యుల సంతోషానికి హద్దులు లేవు. దక్షిణాదిలో ఇటువంటి విధానంతో స్టంట్ వేయడం రెండవదని వైద్యులు తెలిపారు. ఈ విధానంతో గుండెలో బ్లాకైన నాళాలను త్వరగా గుర్చించడంతో పాటు సంట్ ఎంపిక సులువైందన్నారు.సాధారణంగా స్టంట్ అమర్చేందుకు సుమారు గంట సమయం తీసుకుంటే ఏఐ అవివిగోస్ ప్లస్ సాయంతో కేవలం 45నిమిషాల్లోనే పూర్తి చేసినట్లు వారు వివరించారు. మరోవైపు స్టంట్ వేసిన రోగి తర్వగా కోలుకోవడంతో పాటు ఆరోగ్యంగా తనపని తాను చేసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే మ్యాథ్స్ పోటీలు

మల్కాజిగిరి,డిసెంబర్21, (ప్రజా కలం ప్రతినిధి)
నాగారం సెరినిటీ పాఠశాల లో మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. మ్యాథ్స్ చాంపియన్ లాంటి పోటీలు విద్యార్థులలో అంతర్గతంగా నిమిడికృతమై ఉన్నటువంటి జ్ఞానాన్ని వెలికితీసి వారిలో నూతన ఉత్తేజం కలుగజేస్తాయని, నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయుడు ఉపేంద్ర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఐపిల్ క్రికెట్ మాదిరిగా విద్యార్థులను 10జట్లుగా (మ్యాథ్స్ స్నైపర్స్,మ్యాథ్స్ పైరేట్స్,మ్యాథ్స్ వారియర్స్, మ్యాథ్స్ డిఫెండర్స్,మ్యాథ్స్ మేట్స్,మ్యాథ్స్ టైటాన్స్, యూనిక్ మ్యాథర్స్,మ్యాథ్స్ చాలెంజర్స్,మ్యాథ్స్ సూపర్ కింగ్స్,మ్యాథ్స్ మెజీషియన్స్) విభజించి,రోజుకు మూడు పోటీలుగా మొత్తం 20 రోజులు 60 పోటీలు అనగా డిసెంబర్ 1తేది నుండి డిసెంబర్ 20 వతేది వరకు జరిగాయని తెలియజేశారు. ఈ మ్యాథ్స్ పోటీలు అన్ని ఉత్సాహంగా,హెూరాహెూరీగా జరిగాయన్నారు. ఫైనల్ మ్యాచ్లో మ్యాథ్స్ చాలెంజర్స్ పై మ్యాథ్స్ పైరేట్స్ జట్టు అత్యు న్నత ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచి 2024-25 మ్యాథ్స్ చాంపియన్ షిప్ ని అందుకున్నారు.బహుమతి ప్రధాన ఉత్సవంలో విశేషమైన నైపుణ్యం చూపించిన విద్యార్థులను పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com